Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం Telephone : 1343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	2 65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ 2.

ప్రాసెస్ బ్లాకులు
హాఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సూపర్‌లో చేసి యివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 6 :: సంచిక 44 | విజయవాడ, ఆగస్టు 13, 1965 శుక్రవారం | 6 పేజీలు :: 8 పైసలు

హైదరాబాద్ లో రెండు సార్లు విద్యార్థులపై లాఠీ చార్జీలు

యూనివర్శిటీ కాలేజీ హాలులోనికి తోసుకుపోవడానికి యత్నం

మూగిన వెయ్యిమందిని తరమడానికి బాష్పవాయువు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 13—

యూనివర్శిటీ ఆర్ట్సు కాలేజీ భవనంలోకి బలవంతంగా ప్రవేశించడానికి యత్నించిన విద్యార్థుల గుంపుపై పోలీసులు నేడు రెండు సార్లు లాఠీచార్జి చేశారు.

ఆల్లరిమూకలను చెదరగొట్టడానికి నేటి మధ్యాహ్నం పోలీసులు రెండుసార్లు బాష్పవాయువు ప్రయోగించారు.

ఈ సందర్భంలో గాయపడిన ఇద్దరు విద్యార్థులను ఆస్పత్రిలో చేర్చారు. పెద్దఖాయి తగలడంవల్ల ఒక కానిస్టేబుల్ చేతికి గాయం తగిలింది.

హైదరాబాద్‌లోని కాలేజీ విద్యార్థులు నేడు కూడా సమ్మె కొనసాగించారు.

కన్న పోలీసుల చర్యపై న్యాయదర్యాప్తు జరపవలసిందిగా కూడా విద్యార్థులు కోరారు

హైదరాబాద్‌లో షాపుల మూసివేత

హైదరాబాద్, ఆగస్టు 12 — నగరంలో విద్యార్థుల ప్రదర్శనల సందర్భంగా కొన్ని సంఘటనలు జరిగిన అట్రాక్షన్ సెంటర్‌లోను, సుల్తాన్ బజార్‌లోను షాపులను నిన్న మూసివేశారు. ఆదివారం, శుక్రవారాలు బాజారులో పోలీసుల ఆధ్వర్యంలో విరివిగా హ్యాండ్ జరపాలని హైదరాబాద్ వర్తకుల సంఘం నిశ్చయించింది.

ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో భద్రతాచర్యలు

ఉస్మానియా యూనివర్శిటీ ఆవరణలో గాంధీ విగ్రహం కాపాడబడినదై 17 నెక్లస్ రిజర్వ్ పోలీసులను, రెండు బాష్పవాయు దళాలను నియమించడం జరిగినట్లు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ విక్టర్ పేర్కొన్నారు.

పరిస్థితి త్వరితగతిని దిగజారిపోయిన పక్షంలో బాష్పవాయు ప్రయోగం అనివార్యమైనదని ఆయన అన్నారు.

యూనివర్శిటీ ఆవరణలోని కళాశాలకు చెందని 200 మంది విద్యార్థులు బలవంతంగా ఆర్ట్సు కాలేజి ఆవరణలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో ఆల్లరి ప్రారంభమైనదని ఆయన అన్నారు. విరసత ఆర్ట్సు కాలేజి విద్యార్థులేనని, గుర్తుపట్టడానికి అవకాశం లేనందున వీరిని లోనికి అనుమతించడానికి యూనివర్శిటీ రిజిస్ట్రారు గాని ఆర్ట్సు కాలేజి ప్రిన్సిపాల్‌గాని అంగీకరించలేదని. మైగా వారు ఆల్లరులను కంకించారని. కళాశాలలో ప్రవేశించవలసిన పని విద్యార్థులవద్ద పుస్తకాలుకూడా లేవని ఆయన అన్నారు.

యూనివర్శిటీ అధికారులు అనుమతించే పక్షంలో కాలేజీలోనికి వెళ్లామని, లేనిపక్షంలో తరగతి వెళ్ళిపోవలసిందని ఈదళలో పోలీసులు తారని, ఈ సమయంలో యూనివర్శిటీ ఆవరణలో 144 వ సెక్షన్ అమలులో ఉందని శ్రీ విక్టర్ వివరించారు. ఈ సమయంలో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు గుమి కూడడం ప్రారంభించారని, వీరు అల్లరులు చేస్తే పోలీసుల హెచ్చరికలను లక్ష్యపెట్టకుండా విధ్వంసాలు ప్రారంభించారని, తగినంత వ్యవధిలో హెచ్చరికలను ఇచ్చిన అనంతరం బాష్పవాయువును ప్రయోగించడం జరిగిందని ఆయన అన్నారు.

విద్యార్థులు రాళ్ళుతీసుకొని పోలీసులపై దాడి చేయడం ప్రారంభించినట్లు చెప్పబడుతున్నది. దీనిపై విద్యార్థులు వెంబడించి చెదరగొట్టవలసిందిగా లాఠీ పార్టీని కోరడం జరగడంతో విద్యార్థులు పదేపదే "ఎ" "బి" హాస్టళ్లలోనికి చేరుతున్నారు. "బి" హాస్టల్‌లో చేరిన కొందరు విద్యార్థులు పైనుంచి పోలీసులపైకి రాళ్ళను విసరడం ప్రారంభించినట్లు పోలీసులు చెపుతున్నారు. "బి" హాస్టల్ వార్డెన్ శ్రీ కృష్ణరావు పోలీసులలోనికి ప్రవేశించకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారని. దీనిపై హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు రాళ్ళు విసరకుండా చూసి పరిస్థితిని అదుపు చేయవలసిందిగా పోలీసులు అయనను కోరారని, హాస్టల్ వార్డెన్ తన సహాయతను వ్యక్తంచేయడంతో పోలీసులు

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"మేస్టారూ : ఈ వారం స్కూలుకి రాలేను. కిరసనాయిల్ క్యూలో నా వంతు ఎప్పుడు వస్తుందో - మరి"

శాసన సభకు వేతన సంఘం నివేదిక

ఆర్థిక మంత్రిత్వ శాఖచే సమర్పణ

హైదరాబాద్, ఆగస్టు 12—కాబ్రాలిక సహాయంపై వేతన సంఘం ఏర్పడినదనీ, అందుపై ప్రభుత్వవిధేయులను ఆర్థిక మంత్రిత్వ శాఖవారు చేసు కావున వర్ణ వారి ముందు ఉంచారు.

నిపారసులు ఏ శేడీమంది అమలులోకి రావాలన్న ఒక్క విషయంతో సంఘంవారి అభిప్రాయాలు ప్రభుత్వం పాలించలేకు కాబ్రాలిక సహాయం ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి శేడీమంది అమలులోకి రావాలని సంఘం సిపారసు చేసింది. ప్రభుత్వం జూన్ మొదటి శేడీమంది అమలు పరచింది.

గెరిల్లా స్థావరాలపై అమెరికన్ బాంబర్ విమానాల దాడి

సైగాన్, ఆగస్టు 12—అమెరికా బాంబర్ విమానాలు విస్తృత దక్కోకో స్థావరం వద్ద వున్న వియట్‌కాంగ్ గెరిల్లా స్థావరాలపై బాంబులు వేశాయి.

దక్షిణ వియత్నాం పర్వత ప్రాంతాలలో గత ఎనిమిదిరోజులుగా వీక్షణ పోరాటం జరుగుతున్న పునరేపేపజరికి నిజయం లభించలేదు.

సైగాన్‌కు తూర్పుగా 216 మైళ్ళ దూరంలో వున్న దక్కోకో చుట్టుప్రక్కల తమను ఎదుర్కొనవలసిందిగా అమెరికన్ సైనికులను వియట్‌కాంగ్ గెరిల్లాలు కోరినట్లు ద్వారా సవాలుచేశారు

మూడు రోజుల క్రితం పైన, దక్కోకో మధ్య గెరిల్లాల దాడులకు గురియైన రిపబ్లికాం పాయాన వటాలం ఇప్పటికీ దక్కోకో నాల్గుమైళ్ళ దూరంలో వున్నదని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.



ఫ్రెంచి సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఆండ్రేమాలో ఢిల్లీలో ప్రధాని శాస్త్రిని కలుసుకున్నప్పుడు తీసిన చిత్రం

కాశ్మీర్‌లో తిరిగి ప్రశాంతి

బుధవారంనాడు ఎట్టి సంఘర్షణలు లేవట

శ్రీనగర్, ఆగస్టు 12 — శ్రీనగర్‌లోను కాశ్మీర్ లోయలోని తదితర ప్రాంతాలలోను పరిస్థితి విషమం. గతరాత్రి ప్రశాంతంగా వున్నది.

పాకిస్తాన్ సాయుధదళాలకు, భారతీయ రక్షణ దళాలకు మధ్య కొత్తగా ఎట్టి సంఘర్షణలు జరగలేదు.

పాకిస్తాన్ దురాక్రమణదారుల నుంచి లోయను రక్షించడానికి తాము సిద్ధంగా వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు అసంఖ్యాకంగా చెల్లిగాంలు వచ్చాయి.

శ్రీనగర్ శివాడులలో పలు వివిధ ప్రాంతాలలో భారత రక్షణ దళాలు పెక్కు ఆయుధాలను, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారు.

దురాక్రమణదారులను అరికట్టడానికి శ్రీనగర్‌లో గత రాత్రి కర్ఫ్యూ విధించారు.

శ్రీనగర్‌లో ప్రజల ప్రశాంతంగా, తమ మామూలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు.

పార్లమెంట్ సర్దాకాల సమావేశంలో ఎగువ సభలు విదానంపై ప్రభుత్వం తీర్మానాన్నిప్రతిపాదించ వచ్చునని తెలుస్తున్నది.

జనరల్ కరియప్ప పై హక్కుల తీర్మానం

కమిటీ పరిశీలనకు నివేదించడానికి తగినదిగా లేదని స్పీకర్ రూలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12.—

జనరల్ కె. ఎం. కరియప్పకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రతిపాదించిన హక్కుల తీర్మానం ప్రివిలేజెస్ కమిటీకి నివేదించడానికి తగినదిగా లేదని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు తమ రూలింగ్ ఇచ్చారు.

జనరల్ కరియప్ప వ్రాసిన ఇంగ్లీషు లేఖ శాసనసభ్యులకు పంపించినవన్నారు. తీర్మానాన్ని కమిటీకి నివేదించడంవల్ల ఎట్టిప్రయోజనం చేకూరదన్నారు.

ఈ విషయంపై తీవ్రమైన దృక్పథాన్ని తీసుకోకుండా ఉండడం సరళ చాలా హుందాగా ఉన్నదన్నారు.

ఇదే విషయంపై వ్యాసాన్ని ప్రచురించిన వార్తాపత్రికలు ఎడిటర్ ఇన్ చీఫ్‌పై తగ్గ తీసుకోవాలన్న శ్రీ కె. గోవిందరావు, శ్రీ ఎ. రామచంద్రరావు తీర్మానం విషయంలో వ్యాసకర్తనే వివరణ వివరణ ఎడిటర్-ఇన్ చీఫ్ విషయం ఇకపరిశీలన అవసరం లేదని స్పీకర్ అన్నారు.

హైదరాబాద్‌లో శ్రీ వేదాంత కవికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 12— ప్రసిద్ధ తెలుగు కవి వేదుల్కం లాలిత్యాన్నర్‌లో మహా సన్మానం జరిగింది

రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖవారు ఏర్పాటు చేసిన ఈ సన్మాన సభకు సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎమ్. అప్పారావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ వేదాంత కవిని సత్కరించారు.

శ్రీ వేదాంతకవి సత్కారానికి తాను వ్రాసిన పద్యాలు చదివి వినిపించారు.

ఈ సందర్భంలో కవికి తుమ్మలపల్లి. 116 రూపాయలు పర్సును బహూకరించి సత్కరించారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సందర్భ సమర్పణ చేశారు.

ప్రధాని శ్రీ శాస్త్రి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు. 12— ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రేపు రాత్రి 8.30 గంటలకు దేశ ప్రజల నుద్దేశించి ఆకాశవాణిలో ప్రసంగిస్తారు. ఆకాశవాణి కేంద్రాలన్నీ ఈ ప్రసంగాన్ని రికార్డు చేస్తాయి.

పాక్ దురాక్రమణ చర్యల ప్రతిఘటనకు ఇండియా దృఢ సంకల్పం

ఉథాంట్‌కు భారత ప్రతినిధి స్పష్టీకరణ

సేనల ఉపసంహరణకు కరాచీని ఒప్పించవలసినదిగా సూచన

న్యూయార్క్, ఆగస్టు 12—

కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణి పొడవునా పాకిస్తానీయుల అక్రమ ప్రవేశాన్ని గట్టిగా ఎదుర్కొనాలన్న దృఢ సంకల్పాన్ని ఇండియా నిన్న ఐక్యరాజ్య సమితికి తెలియజేసింది.

తన సేనలను ఉపసంహరించుకొని, అట్టి దురాక్రమణకు ఒడిగట్టకుండా పాకిస్తాన్‌ను ఒప్పించవలసిందిగా కూడా సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను ఇండియా కోరింది.

సమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్ నిన్న ఉథాంట్‌ను కలుసుకొని "విగ్రహం" మానవలసిందిగా భారత ప్రభుత్వానికి సోమవారం నాడు ఉథాంట్ చేసిన విజ్ఞప్తిపై ఇండియా వైఖరిని తెలియజేశారు.

ఉథాంట్ గత సోమవారం నాడు పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ అంబార్ ఆలీని కూడా కలుసుకొని కాశ్మీర్ సంఘటనలపై తన "తీవ్ర ఆందోళన"ను వ్యక్తపరచి ఓర్మి వహించవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

"ఆజాద్ కాశ్మీర్" పేరిట అని పిలవబడే ప్రాంతాలు పాకిస్తాన్ ఆధీనంలోవున్న పైన్యం మినహా ఏమీకాదని దాలాకాలం క్రితమే కాశ్మీర్‌పై సమితి కమిషన్ స్పష్టీకరించింది

"ఆజాద్ కాశ్మీర్"అని పిలవబడే ప్రాంతాలపై పాకిస్తాన్ ప్రభుత్వానికి పూర్తి అధికారం వున్నట్లు విషయాన్నికూడా నిర్దేశించారు. వాస్తవానికి అక్కడ మిగతా కాశ్మీర్‌కంటె యెక్కువ నియంత్రణ వున్న విషయం అందరికీ తెలిసిందే.

ఈ కారణాలవల్ల ఈ దుర్యోధనపై తనకు గల అంతర్జాతీయ బాధ్యతలనుంచి తప్పించుకొనడానికి పాకిస్తాన్‌కు ఎటి అవకాశంలేదు.

కాశ్మీర్‌లో ఇండియా ఎట్టి దుర్యోధనపై తీసుకున్నా అది ఇండియన్ యూనియన్ భద్రతకు అక్కడ శాంతి, భద్రతలను కాపాడడానికి ఉద్దేశించినదని శ్రీ మిశ్రా ఉథాంట్‌కు స్పష్టం చేశారు.

భారతప్రభుత్వం అదేశాలను పురస్కరించుకొని శ్రీ మిశ్రా ఉథాంట్‌ను కలుసుకొని యుద్ధ విరమణరేఖపై పెద్దఎత్తున ఆయుధాలతో ఉల్లంఘించిన పాకిస్తాన్ సైనికులే కాశ్మీరులో సంఘర్షణకు బాధ్యులని నిరాధారమైన భారతరాయనాడుగా

అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

జాతీయ పథకం అవసరమని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 12—

దేశంలో అనావృష్టికి గురవుతున్న ప్రాంతాల అభివృద్ధికై జాతీయ ప్రణాళిక ఒకటి అవసరమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో మన రాష్ట్రానికి చెందిన సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు.

దక్షిణ రాష్ట్రాలలోను, మహారాష్ట్రలోను తరచు అనావృష్టికి గురయ్యే ప్రాంతాలలో పరిస్థితిని మెరుగుపరచడానికి ఒక బృహత్పథకాన్ని రూపొందించాలని లోగడ కేంద్రం ప్రతిపాదించినా, తరువాత దానికి వ్యక్తిగతమైన ఆదరణ లభించలేదని, కనీసం నాల్గవ ప్రణాళికలోనైనా అటువంటి పథకాన్ని అమలుచేయడం జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల ఖర్చుకాక రాష్ట్ర చతుర్థ ప్రణాళికపై 700 కోట్లు ఖర్చు తలపెట్టబడిందని, మొత్తం 1000 కోట్ల మేరకైనా రాష్ట్రంలో పెట్టుబడిని పెంచకపోతే మన రాష్ట్రంలో తలసరి ఆదాయం అతి తక్కువ భారత స్థాయికి రాదని ఆయన అన్నారు

పార్లమెంట్‌లోని ఆంధ్ర సభ్యులు మన రాష్ట్రం అవసరాలను కేంద్రప్రభుత్వ దృష్టికి తేవాలని, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్రం స్వీకరించడం, అయిదవ పంచవర్ష ప్రణాళికలో రాష్ట్ర రంగ పరిశ్రమలలో కొన్నింటిని మన రాష్ట్రంలో స్థాపించవలసిన అవసరం మొదలయిన వాటిని కేంద్రం దృష్టికి తేవాలని ఆయన అన్నారు.

ఆయా ప్రభుత్వాలను కలుసుకొని పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనాలన్న భారత ప్రభుత్వం దృఢ సంకల్పాన్ని తెలియజేయడంవల్ల కాన్ బెర్రా సమావేశంకూడా విఫలమైనదిలేక అమెరికన్ వార్తా సంస్థ పేర్కొన్నట్టు ఈ వివాదంలో ఆస్ట్రేలియా మధ్యవర్తిత్వాన్ని కోరినదీ వృథాగా తెలియరాలేదు.

ఆస్ట్రేలియా మధ్యవర్తిత్వం ?

ఈ సమస్య విషయంలో ఇండియా ఆస్ట్రేలియా మధ్యవర్తిత్వాన్ని కోరుతున్నట్టు ఒక అమెరికన్ వార్తాసంస్థ కాన్‌బెర్రా నుంచి పంపిన వార్తపట్ల కూడా ఆశ్చర్యం వెలిబుచ్చుతున్నారు. ఆస్ట్రేలియాలోని భారత దౌత్యప్రతినిధి శ్రీ డి. ఎస్. కుట్టీ అక్కడి ఆస్ట్రేలియా విదేశాంగశాఖ అధిపతి సిమ్ సాన్ కలుసుకోవడంతో ఈ కథ వెలువడింది.

ఆయా ప్రభుత్వాలను కలుసుకొని పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనాలన్న భారత ప్రభుత్వం దృఢ సంకల్పాన్ని తెలియజేయడంవల్ల కాన్‌బెర్రా సమావేశంకూడా విఫలమైనదిలేక అమెరికన్ వార్తా సంస్థ పేర్కొన్నట్టు ఈ వివాదంలో ఆస్ట్రేలియా మధ్యవర్తిత్వాన్ని కోరినదీ వృథాగా తెలియరాలేదు.

శ్రీనందా శ్రీనగర్ రాక

సరిహద్దు పరిస్థితిపై ముఖ్యమంత్రితో చర్చలు

శ్రీనగర్ ఆగస్టు 12—కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడకు వచ్చి పెంబడే కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్. సాదిక్‌తో ప్రైవేటు లోయలు ఉన్నతాధికారులతో సరిహద్దు పరిస్థితిపై చర్చించారు.

పాక్ దురాక్రమణ యుద్ధవిరమణ రేఖ ఆక్రమించడంతో కాశ్మీర్ ప్రభుత్వం నైకొన్న సమస్యలపై సర్వోన్నత శ్రీ నందా సంతృప్తి ప్రకటించినట్లు తెలియవచ్చింది.

హైదరాబాద్, ఆగస్టు 11— సెంటు 800 రూపాయలకు ఆ జీతంగల ఉద్యోగులు గత జూన్ ఒకటవ తేదీమంది ప్రావిడెంట్ ఫండ్ సభ్యుల విస్తరణం చేయడంపై

ఆంధ్రజ్యోతి

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకానుబంధం

ఆగస్టు 15 వ తేదీనాడు భారతదేశం 19 వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనున్నది. ఈ మహత్తర సందర్భంలో "ఆంధ్రజ్యోతి" ప్రత్యేక వ్యాసాలు, గేయాలు, చిత్రాలతో ప్రత్యేకానుబంధం ప్రచురిస్తున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

ఎక్కువ పేజీలతో : చక్కని ఆకర్షణలతో

— మేనేజరు, ఆంధ్రజ్యోతి.

1965 ఆగస్టు 13 శుక్రవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రావణ బహుళ పాడ్యమి
పాడ్యమి: సా॥ 4.02
రోజు: సా॥ 11.12
వర్జ్యం రా॥ 7.10 నుంచి 8.56 వరకు

1965 ఆగస్టు 14 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
శ్రావణ బహుళ విదియ
విదియ: సా॥ 5.56
శతభిషం: సా॥ 1.46
వర్జ్యం: రా॥ 8.46 నుంచి 10.30 వరకు

ఆంధ్ర జ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కాశ్మీర్ పరిస్థితి

కాశ్మీర్‌లో పరిస్థితి చక్కనవుతున్నట్టు వృత్తమవుతున్నది; శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పినట్టు 1947 నాటి పరిస్థితి తిరిగి ఏర్పడుతున్నది.

కడచిన వారం రోజులలో యుద్ధ విరమణ రేఖను దాటి వందలాది సాయుధులైన పాకిస్తానీయులు కాశ్మీర్ లోయలో చొరబడ్డారు; రెండు మూడు చోట్ల రేఖకు 42 మైళ్ళ దూరం వరకు, శ్రీనగర్‌కు ఇరవై మైళ్ళ సమీపంవరకు చొచ్చుకు వచ్చారు; ఇంకా పెక్కుచోట్ల రేఖను దాటి పదిమైళ్ళదూరం వరకు వచ్చారు. గృహాలను, పాఠశాలలను దహనంచేయడం, వంతెనలను పడగొట్టి రాకపోకలకు అంతరాయం కలిగించడం, పశువులను వీలైతే ఎత్తుకుపోవడం, వీలుకానప్పుడు వధించడం, గ్రామస్థులలో భయోత్పాతం కలిగించడం నుంచి అన్ని రకాల విద్రోహ చర్యలను వారు కొనసాగిస్తున్నారు.

ఇదంతా ఒక నిర్ణీత పథకం ప్రకారం జరుగుతున్నదనడానికి సందేహంలేదు. కాశ్మీర్ మన ఇండియానుంచి విముక్తం చెయ్యడం తమ లక్ష్యమని బాధ్యతగల పాక్ నాయకులు చాలకాలంగా బెదరిస్తూనే వున్నారు. ఇందుకోసం అల్జీరియన్ గెరిల్లాల పద్ధతిలో పోరాటం సాగించడం జరుగుతుందని, బృహత్పథకం ఒకటి తయారవుతున్నదని కూడా వారు ప్రగల్భాలు పలికారు. ఆ బృహత్పథకంలో భాగంగానే కడచిన వారంరోజుల సంఘటనలు జరుగుతుండవచ్చు.

యుద్ధ విరమణ రేఖకు ఆవలి వైపునుంచి పాకిస్తాన్ పౌరులు మన స్థావరాలపై కాల్పులు చేయడం, ఆ సందడిలో ఇద్దరు ముగ్గురు చొచ్చున విద్రోహులు రేఖను దాటి రావడం, ముందుగా విర్ణయించుకున్న సంకేత స్థలంలో యాభైమంది వందమంది వరకు జట్లు జట్లుగా కలియడం, విధ్వంసకాండ సాగించడం, పారిపోవడం — ఇదంతా పాక్ నాయకులు ప్రస్తావించిన బృహత్పథకంలో భాగం కాక మరేమిటి?

ఈ దుశ్చర్యలతో తమకు సంబంధంలేదని పాక్ విదేశాంగ మంత్రి భుట్టో బుకాయిస్తున్నారు. 1947లో కొండ జాతుల వారిని కాశ్మీర్ లోయలోకి తోలి నప్పుడు కూడా పాకిస్తాన్ ఇదే విధంగా బుకాయించింది. ఐక్యరాజ్యసమితి పరిశీలనలు జరిపి పాకిస్తాన్ దురాక్రమణ జరిపినట్టు తీర్పు ఇచ్చిన తరువాత గాని, తమ ప్రమేయం వుందని అది ఒప్పుకోలేదు. ఇప్పుడు సయితంసమితి ముఖ్యనైతిక పరిశీలకుడు అదేతీర్పు ఇస్తున్నాడు. యుద్ధ విరమణ రేఖ ఉల్లంఘన భారీఎత్తున జరిగినట్టు అతడు సమితి కార్యదర్శికి నివేదిక పంపించాడు. ఇంత జరిగినా, తమ జోక్యం లేదని భుట్టో బుకాయింపును మానలేదు.

అంతేకాదు: పాక్ దాడి మూకలకు, భారత సేనలకు జరిగిన సంఘర్షణలలో సుమారు వందమంది దుండగులు మరణించారు; మరెందరో పట్టుబడ్డారు; వారిలో పాక్ సైనికాధికారు లుండడమేకాదు; పాకిస్తాన్ సేన లుపయోగించే ఆయుధాలుకూడా ఎన్నో పట్టుబడ్డాయి.

పాకిస్తాన్ రేడియో సిగ్గు విడిచి ప్రచారం చేస్తున్నట్టు, ఈ సంఘర్షణలన్నీ స్థానిక ప్రజల "విప్లవం" ఫలితమే అయితే, వారివద్ద పాక్ ఆయుధాలు పట్టుబడడం ఎలా జరిగింది? షేక్ అబ్దుల్లా అరెస్టుకు నిరసనగా కాశ్మీర్ ప్రజలు—తిరిగి పాకిస్తాన్ రేడియో చెబుతున్నట్టు—తిరగబడుతున్నారనడమే నిజమైతే, అబ్దుల్లా అరెస్టు జరిగిన ఇన్నాళ్ళకు ఈ తిరుగుబాటు ఎందుకు ప్రారంభమైనట్టు?

ఇదంతా పట్టి బూకరింపు. పాకిస్తాన్ సవికట్టుకుని విద్రోహులను కాశ్మీర్ లోయలోకి పంపిస్తున్నది. వారికి ఆయుధాలను, బాంబులను, ఆహారాదిసామగ్రిని ఇచ్చి మరీ పంపిస్తున్నది. ఇండియాను చికాకు పరచడం, ఉద్రిక్తపరచడం, వీలైతే తన షరతులపై రాజీకి ఒప్పించడం—ఇవే పాకిస్తాన్ కోరుతున్నది. పద్దెనిమిదేళ్ళుగా తన ప్రయత్నాల వైఫల్యంనుంచి అది ఏమీ నేర్చుకోలేదు; కచ్ పోరాటంనుంచి ఏమీ నేర్చుకోలేదు; కార్గిల్ ఉదంతంనుంచి కూడా నేర్చుకోలేదు.

భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు ఆక్షేపణ తెలియజేసింది: సమితికి ఫిర్యాదు చేసింది; అమెరికా, బ్రిటన్, రష్యా, అరబ్ రిపబ్లిక్‌లవంటి మిత్రదేశాలన్నిటికి యథార్థ పరిస్థితిని ఎరుకపరచింది. ఇంతే దాలదు; పాకిస్తాన్‌కు దాని పద్ధతిలోనే తగు జవాబు చెప్పాలి; ఒక దెబ్బ కొడితే పది దెబ్బలు తీయడానికి సిద్ధపడాలి; మరెన్నడు ఇట్టి ఆకతాయితనానికి అది దిగకుండా బుద్ధి చెప్పాలి కాశ్మీర్ స్థానిక ప్రజల సానుభూతి, సహకారాలు భారత సేనలపట్ల పూర్తిగా వున్నాయి. విద్రోహులు గాలింపులో, పట్టివేతలో వారు ఎంతైనా తోడ్పడుతున్నారు. అయినా, అది చాలదు. మిగతాదేశం సమైక్యంగా, క్రమశిక్షణతో విలబడాలి బయటనుంచి ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి సర్వశక్తిని కేంద్రీకరించవలసిన తరుణంలో లోపలినుంచి ప్రమాదాలను సృష్టించరాదు. ప్రభుత్వం దృష్టిని, సైన్యం దృష్టిని ఆల్లరులతో, ఆందోళనలతో మరల్చరాదు. సరిగా అదే ఇప్పుడు దేశంలో జరుగుతున్నది. అది జరగకుండా చేయడమే ఈ నాడు ప్రతి పౌరుని విధి.

కేరళ గవర్నర్ మహాదాయ శ్రీ ఆర్. ప్రసాద్ ఆగస్టు 11 వ తేదీన మాట్లాడుతూ దూరవ్యవహారాల అమలుపై "పార్టీ పాంచే షన్ వంద్ ఏ పుణుని విపాసనుమ కేరళ ప్రభుత్వం అమోదించింది తలియజేశారు.

ప్రపంచ రాజకీయాలు

హెరాల్డ్ విల్సన్ పథకాల వైఫల్యం

బ్రిటన్ లేబర్ ప్రభుత్వం తన 900 రోజుల పరిపాలనా కాలంలోను అవలంబించిన ఆర్థిక విధానాలను గురించి కిందటివారం లేఖలో చర్చించడం జరిగింది. ఎన్నికలలో చేసిన వాగ్దానాలను లేబర్ ప్రభుత్వం ఉల్లంఘించి, మాటల గారడీతో ఎలా "మసీపూసి మారేడుకాయ" చేసిందీ దానిలో వివరించడం జరిగింది.

విల్సన్ ప్రభుత్వం దిలాసా ఏమిటంటే లిబరల్ పార్టీ సభ్యులు కామన్సులో ఎప్పుడూ తమకే అనుకూలంగా వోటువేయనప్పటికీ వారు ప్రతిపక్షంతో కలిసి కూడా ఎప్పుడూ వోటువేయకపోవడమే. వారు అనుకుంటున్నారు.

ఆర్థిక రంగంలో లేబర్ ప్రభుత్వ విధానాలు సఫలంకావడమే ఇన్నిటిప్రమాదం కాదు. ఏ విదేశాంగ విధానాన్ని గురించి ప్రచారంచేసి, విల్సన్ ఎన్నికైనాడో దాని విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనవల్ల అందరు నిస్తేజులయి ప్రమాదం వున్నది.

ఈ ప్రతిష్టంభన మరింత ప్రమాదకరమైనదని చాలా మంది తటస్థ పరిశీలకులు తలపోస్తున్నారు. నిజానికి, లేబర్ ప్రభుత్వ ఆర్థిక విధానాల వైఫల్యానికి కొంతవరకు ఇదే కారణం కూడా. అయితే, విల్సన్ అభిమానులు మాత్రం ఆర్థిక రంగంలోని సమస్యల్లనే బ్రిటన్ లేబర్ ప్రభుత్వం విదేశాంగ విధానంలో తిరోగతిని పొందవలసి వచ్చిందని చెబుతున్నారనుకోండి.

ఏమైనప్పటికీ, దీన్నిబట్టి ఒక విషయం మాత్రం స్పష్టమౌతున్నది. అది, ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న విధానాల విషయంలో లేబర్ ప్రభుత్వం నిలదొక్కుకోలేకపోవడం. తన విదేశాంగ మంత్రిగా గార్డన్ వాకర్‌ను ఎన్నుకోవడం విల్సన్ విషయమిందాకే, టోరీ ప్రభుత్వం విధానాలలో పెద్ద మార్పు వుండదని అప్పుడే అనుకున్నారు. పైగా, లేబర్ విదేశాంగ మంత్రి బెవిన్ అనుసరించిన విధానాలనే ఇంచుమించు వీరు కూడా అనుసరించగలరని తేలిపోయింది.

ఇవన్నీ ఎన్నికలలో కలెక్కి ఉన్న ఎన్నికలలో కూడా నెగ్గలేక గార్డన్ వాకర్ రాజీనామా చేయవలసివచ్చేటంతటికి, తాను ప్రదర్శించిన పెద్దపెద్ద మాటలను ఆచరణలో పెట్టడానికి విల్సన్‌కు మనోధైర్యం లభించిందని భావించారు.

స్టూవర్ట్ హయాం

మైకేల్ స్టూవర్టు విదేశాంగమంత్రి అయిన తరువాత కూడా ఈ అభిప్రాయం బలంగానే వుంది. స్టూవర్టు మితవాది అయినప్పటికీ అయన శేషంలో బెవిన్ శిష్యవర్గంలోని వారని చెప్పడానికి వీలులేదు. తురర్వృత్తవశాత్తు అయన ఎనిమిది నెలలపాటు విదేశాంగ శాఖ మంత్రిగా వున్న తర్వాత ఈ అభిప్రాయం తొలగిపోయింది. గార్డెన్ వాకర్‌లో "బెవినిస్టు" ధోరణి వున్నప్పటికీ, అయనలో కనిపించిన వాస్తవిక దృక్పథమైనా వున్నది. ఏది సాధ్యమో, ఏది అసాధ్యమో అయనకు తెలుసు.

టోరీ విధానాలను స్టూవర్టు ఎంతగా చక్కికి మక్కి అనుసరించడంటే, కామన్సులో అయన ఎప్పుడు ప్రవంగించినా, టోరీ పక్షాల హర్షధ్వానాలు చేసేవారు.

వియత్నామ్ విషయంలో అయన అమెరికా విధానాలను పూర్తిగా బలపరచాడు. మంత్రుల కాకపూర్వం లేబర్‌పార్టీ నాయకులు చేసిన ఉపన్యాసాలను జ్ఞాపకం పుంచుకుంటే, ఇది నీలగా లజ్జాకరంకూడా.

దీనికి స్టూవర్ట్ ఇటీవల ఒక భారతీయ పత్రికా రచయితతో మువ్వటిగా సంభాషించినట్టుగా 1954 లో జెనీవా వద్ద జరిగిన పశ్చిమ సభ పంచుకొన్నట్టు (రష్యా, బ్రిటన్‌లు) తమ మిత్ర రాజ్యాలకి పరిపూర్ణ గావున్న మేరకే ఆ ఒప్పందం జయప్రదంగా అమలుజరగగలదని భావించబడిందని, దాని ప్రకారమే తాము వియత్నామ్ విషయంలో అమెరికా విధానాన్ని గట్టిగా బలపరుస్తున్నామని శ్రీ స్టూవర్టు విచిత్రమైన వివరణ చెప్పాడు.

రెండు ప్రశ్నలు

రెండు విషయాలు కనుక బుజువైతే, ఈ వాదాన్ని అంగీకరించవచ్చు.

మొదటిది: వియత్నామ్‌పై జరుగుతున్న దాడి తాము ప్రయత్నించిన ఒప్పందాలను, తీరా అవి జరిగిన తర్వాత వంతకం చేయడానికి తాము నిరాకరించిన ఒప్పందాలను అమెరికన్లు గౌరవించదలచుకున్నారా?

రెండవది: వియత్నాం విషయంలో అమెరికన్లను బాహాటంగా సమర్థించడానికి బ్రిటన్ ప్రయత్నించినంతమేరకు ఈ పందాన్నంలో అమెరికన్ విధానంపై దాని ప్రభావం ఏమైనా వున్నదా?

తురర్వృత్తవశాత్తు, ఈ రెండింటిలో ఏ విషయంలోకూడా తగు బుజువు లేదు. ఎంతవల్లనంటే, వియత్నామ్‌లో ఒక్క అమెరికన్లే కాక, ఆస్ట్రేలియన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా సైనికులు వున్నారు. వియత్నామ్‌లో తాము తీసుకునే ప్రతి చర్యను సమర్థించవలసిందిగా బ్రిటన్‌ను అమెరికా ఒత్తిడి చేస్తూ వచ్చింది.

తురర్వృత్తవశాత్తు, బ్రిటన్ ప్రభుత్వ చొరవ, వ్యక్తిత్వం ఒక్క వియత్నామ్ విషయంలోనే కనబడలేదు. పాపం ఈ పందర్భంలో విల్సన్ పొరపాటు అన్నింటికీ స్టూవర్టుమీద పందించి ప్రయోజనం కూడా లేదు. విల్సన్ రాజకీయ, సాహిత్య గ్రంథాలను చదివినవాడుకాదు. అయన చదివిన కొద్దిపాటి విషయమైనా బాగా జ్ఞాపకం పెట్టుకుంటాడు. అవసరమైనప్పుడు దానిని బాగా వుపయోగించుకగలడుకూడా. అయన బహుశా "స్లింగ్ రచనలనుచదివి వుంటాడు. సూయజ్ కుతూహల బ్రిటన్ పరిస్థితిని బలపరచాలన్న అయన కలను చూస్తే, అది శ్వేత జాతీయుల ప్రత్యేక బాధ్యత" అనే సామ్రాజ్యవాదుల సిద్ధాంతానికి రూపాంతరమనిపిస్తుంది.

అణ్వస్త్ర యుద్ధ విస్తరణ?

ఈ విధానం వల్ల పొరిగేదేమీ వుండదు. కాకపోతే, "అణ్వస్త్రాలనుంచి రక్షణ" అనే పేరుతో అణ్వస్త్ర యుద్ధాన్ని నిరోధించ మనే ఇండియా వంటి దేశాలకు అణ్వస్త్ర యుద్ధాన్ని తెచ్చిపెట్టడం తప్ప!

అలాగే, విల్సన్ అనుసరిస్తున్న టోరీ విధానాలను, ఒక విధంగా చెప్పాలంటే ప్రచ్ఛన్న యుద్ధవిధానాలను ఇతర రంగాలలో కూడా మార్చవచ్చు.

"టైమ్స్" పత్రిక మాజీ రక్షణ వ్యవహారాల విలేకరిని మంత్రిగా నియమించి, విరాయుధీకరణపై ఒక పథకాన్ని సమర్పించడం యుద్ధీకరణపై ఒక పథకాన్ని సమర్పించడం వంటి బ్రిటన్ ప్రభుత్వం అతడికి విదేశాంగ కార్యాలయంలో ఒకప్రత్యేక గదిని ఏర్పాటు చేసేవరకే విల్సన్ కేవలం విరాయుధీకరణను కోరుతున్నాడని భ్రమపడ్డాము.

లార్డు రాసాంబో చేస్తున్న విరాయుధీకరణ పథక నిర్మాణ యత్నాలు ఆయనరోత్పత్తి కామన్నారు.

పోటీ డిగ్రుటీక్కరం కావడానికే రోహదం చేశుగాదని భావించిన వారుకూడా లేకపోలేదు.

ఒకవేళ ఈ విమర్శకులు అతిశయంగా మాట్లాడారనుకున్నా, గత పదిమిది మాసాల నుంచి రాసాంబో ("టైమ్స్" పత్రికకు మాజీ విలేకరి) చేస్తున్న కృషిని పరిశీలిస్తే, దానివల్ల విరాయుధీకరణ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభన పరిష్కారంకావడం కంటె అది మరింత బిగిసినే లక్షణాలే కనిపిస్తున్నాయి. పర్ అలెక్ డగ్లస్-హ్యూమ్ ఎన్నికై, రాసాంబో రూపొందిస్తున్న పథకం కొత్తదేమీ కాదు. ఇంతకు పూర్వం టోరీల అధికారంలో వున్నప్పటి నుంచి విదేశాంగ కార్యాలయంలో వున్నదే అది.

కాగా, బ్రిటన్ విదేశాంగ కార్యాలయం ఇప్పుడు చేస్తున్న "కృషి" అదే పని మరి అర్థమేకి యాటంబా బుజాండాలనే విషయంలో కూడా బ్రిటన్ ప్రభుత్వం ప్రమాదకరమైన విధానాలనే అనుసరిస్తున్నది. అర్థమేని పవిత్రమైన విధానాలు అనుసరిస్తున్నది.

జెనీవా విరాయుధీకరణ సభలో ఈ ప్రతిపాదనలపై చర్చ జరగాలని కూడా బ్రిటన్ పట్టిస్తున్నది. బాయ్ విల్లాగ్రానాను చేసి లేబర్ పార్టీ నాయకులు అభిప్రాయానికి రాగలిగారో, అవగాహనలనే వారిప్పుడు ఉల్లంఘిస్తున్నారన్న మాట.

కేవలం ఆర్థిక వ్యవహారాలలోనే బ్రిటన్ మరో "1931" సమానా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనబోవడంలేదు. విదేశాంగ వ్యవహారాల విషయంలో కూడా అప్పటి ప్రధాని రామ్సే మెక్డొనాల్డ్‌వలె విల్సన్ కూడా కనుమరుగు కావడానికి రోజులు దగ్గరపడుతున్నాయి.

పూర్వకాలంలో దేశదేశాలకు విస్తరించిన మన సంస్కృతి

"బ్రూణం" అనే మాటకు "అన్న" అని తమిళం మనం అర్థం చేసుకుంటున్నా, "తన్న" అనే అర్థంలోనే దీన్ని అదిలో వాడేవారట "పాపం" అనే దానికి సత్యాయవంగాకూడా దీన్ని వినియోగించేవారట. అన్నచేయడం తప్పుగా భావించబడిన కాలంలో "బ్రూణం" అనే దానికి ఈ అర్థాలు వుండేవి కావేమో!

ఏమైనా అన్నప్పుడు చేయకుండా "సత్యకాలం"గా కొందరు భావిస్తుంటే వేదయుగంలోనైనా చాలామందికి సంపారాలు గడిచేవి కావు అన్నప్పుడు విచ్చేసారు వాటిని అన్నంగా ఇచ్చేవారు కాదుకూడా. "వృద్ధి" అనే పేరు పెట్టి, వడ్డీగా వారు కొంత ప్రతిఫలాన్ని కాజేస్తే వారు, "వృద్ధి" అంటే "వడ్డీ" అని తమిళ మనకు పుండు వుంటుంది. ఈ వృద్ధి నాణ్యతకు సిద్ధాంత—కాయకవృద్ధి, కాలిక వృద్ధి, కాలిక వృద్ధి, చక్రవృద్ధి, మదత, వడ్డీ అనేది కొత్తగా ఈ కలికాలంలోనే లేదనడానికి "చక్రవృద్ధి" అనే ప్రాచీన పద్ధతిని బట్టి తెలుసుకోవచ్చు.

పూర్వకాలపు పరవతి పొకత్యాలను గురించి చర్చించడం ఇక్కడ నా ఉద్దేశంకాదు. కాలిఫోర్నియా అర్థశాస్త్ర ప్రకారం సముద్రాంతర వ్యాపారాలకై ఋణాలిచ్చే సందర్భంలో ఒక రూపాయకి అన్న పెడితే, దీనిది తర్వాత అవతల పాయిదాలు కలిపి దాదాపు మూడున్నర రూపాయలు తిరిగి వచ్చుకొనే వారని చెప్పడానికే ఈ ప్రక్తిని నేను తీసుకువచ్చాను.

రూపాయికి సాధారణ రెండున్నర రూపాయల వడ్డీని చెల్లించి కొందరు సముద్రాంతర వ్యాపారాన్ని చేసేవారంటే ఆ ప్రాచీన కాలంలో ఆ వ్యాపారం ఏకేసంగా లాభకరమని అర్థంచి పెట్టేదన్నమాట. ఋణదాతలు ఇంత పెద్ద వడ్డీని కోరేవారంటే, ఆ వ్యాపారం చాలా ప్రమాదకరితమైన దన్నమాట!

విదేశ వ్యాపారం

సముద్రయానం తగదని, దాన్ని చేసినవారు మలినపడుతారని, ఈ పెద్దమ్మకాలు క్రిమ్రుళకం పడవ శతబ్దికి కొంచెం పూర్వం ముందుగా మన దేశంలో జరుగుతున్నాయి గాని, అంతకుముందు మన దేశస్థులు అప్పటికి తమకు తెలిసిన ప్రపంచం నలుమూలలకు వెళ్ళి, వ్యాపారం చేస్తూవుండేవారు. అంగ, ఇంద్ర, యమ, గంధర్వ, కుశ, మలయ, వరాహ, నాగ, రాక్షస, శాక, పూర్వ, అరుణ, కర్పూర, పారశీకాది ద్వీపాలలోనే కాక, శ్యామవర్షతో, కాంబోజదేశంతో, శ్రీరాజ్యంతో మరి పెక్కింటితో వాణిజ్యాన్ని కొనసాగిస్తూ వుండేవారు. బౌద్ధ జాతక కథలు, హిందుపుర పురాణాలు, కౌటిల్యుని అర్థశాస్త్రం, మన దేశానికి చైనాకంటె కల్పిన బౌద్ధ భిక్షువుల యాత్రా వివేచకలు, ఇతర ప్రాచీన గ్రంథాలు, దానవగ్రాంథాలు, శాసనాలు మొదలైనవి పేర్కొంటున్న ఈ ద్వీపాలను, దేశాలను ఇప్పుడు గుర్తించగలమా? అయితే, ఏవి ఏవి? ద్వీపాలు? ఏవి దేశాలు? సింహళం ఒక ద్వీపం అయినా, దాన్ని ప్రాచీన కాలంలో "తామ్రపర్ణి" దేశంగా పేర్కొనేవారట. పర్వతమ ఒక ద్వీపమ అవలేమ. అయినా, దానికి ప్రాచీనమయిన "పారశీక ద్వీపం". ప్రాచీన కాలపు భౌగోళిక నామాలు ఏయే ప్రాంతాలకు వర్తిస్తాయనే దర్శకొత్తది కాదు. అయితే, నిర్ధారణగా ఏమీ చెప్పడానికి వీలులేకుండా ఎప్పటికప్పుడు కొత్త వాదం ఈ దర్శలో ప్రవేశించడానికి అవకాశం వున్నది. India and the World అనే తమ గ్రంథం ద్వారా శ్రీ బుద్ధప్రకాశ్ ఈ దర్శను మరికొంత మెరుగుకు తీసుకువెళ్ళడానికి నూతనంగా ప్రయత్నించారు.

సాంస్కృతిక విజయాలు

వివిధ ద్వీపాలను, దేశాలను గుర్తించడానికి శ్రీ బుద్ధప్రకాశ్ చేసిన దర్శను, దాని సారాంశాలను పెల్లడించడం అంటే, ఆయన ప్రచురించిన మూడు వందల పేజీల పెద్ద పుస్తకంలో కనీసం సగాన్ని ఇక్కడ వ్రాయవలసి వుంటుంది. సాధ్యంకాని అప్రయత్నం చేయక, కూసవమదూరంలో జీవించక, తక్కిన ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలను పెట్టుకొన్నప్పుడు మన దేశం సాధించిన సాంస్కృతిక విజయాలను గురించి ఆయన పేర్కొన్న విషయాలలో కొన్నింటిని ఇక్కడ ఉదహరిస్తాను:

క్రీస్తుకు పూర్వం అయిదవ శతాబ్దిలో యూరోప్లో నగరంలో సోక్రటీస్‌తో కొందరు భారతీయ తత్త్వశాస్త్రజ్ఞులు దార్శనిక చర్చలను కొనసాగించినట్లు యారిస్టోక్సెనస్, యుసీబియస్ అనే వారిద్దరు పేర్కొన్నారు.

క్రీస్తుశకం మూడవ శతాబ్దిలో ఆలోక్యదర్శి బౌద్ధమత ప్రచారకులను తుడిచిపెట్టి, ఉత్తర ఆఫ్రికా, మాసిడోనియా, ఈజిప్టు మొదలైనవాటికి పంపించాడు.

ఇదంతా కారణం, రాజకీయం లేకుండా తమంతగా పాశ్చాత్య ప్రపంచానికి వెళ్లిన మహారక్షిత స్థవిరుడు, 175 వేలమంది గ్రీకు జాతి వారికి బౌద్ధధర్మదీక్ష యిచ్చాడు. వీరిలో పది వేలమంది పరివ్రాజకులైనారు.

పురాతత్త్వ శాస్త్రవేత్తగా శతాబ్దపు ప్రాచీన చరిత్రకు పంజరించిన అనేక విశ్వసనీయ వివరాలను తిరిగి లోకానికి తెలపగలిగిన ఒర్ఫ్లిండర్స్ పెట్రీ మెంపిస్‌లో జరిపిన త్రవ్వకాలలో ఆ పురాతన నగరంలో భారతీయులు నివసిస్తూ వచ్చిన ఒక పేట బయటపడింది. టాలెమీల కాలానికి చెందిన ఒక సమాధిలో ఏడు చక్రంతో, త్రిశూలంతో కూడిన దేవతా విగ్రహాలు కనబడినాయి.

ఒక బౌద్ధమత గ్రంథానికి చెందిన రెండు పుటలు రుమేనియాలోని ఒక పూర్వకాలపు సమాధిని త్రవ్వుతుండగా దొరికినాయి.

క్రీస్తు తర్వాత రోమ్‌లో మొదలిన ఒక తాత్త్విక గ్రంథంలో తుంగభద్ర నదీతీరంలోని బ్రాహ్మణుల మతసూత్రాల ప్రస్తావనున్నది.

పాంపేయీ (ఇటలీ) త్రవ్వకాలలో మదుర శిల్పరీతికి చెందిన ఒక ఒడ్డి విగ్రహం బయల్పడింది. లావనేకన్ త్రవ్వకాలలో దంతపు కోళ్ళ పీటపై కూర్చున్న భారతమాత చిత్రంతో కూడిన ఒక వెండి గిన్నె దొరికింది.

స్వీడన్ ముఖ్య పట్టణం స్టాక్‌హోమ్‌కు సమీపంగావున్న మాలరెన్ సరస్సులోగల సిలన్ దీవిలో ఇల్లు కట్టుకొనడానికి ఒక అసామి 1950 లో పునాదులు త్రవ్వుతుండగా ఒక బుద్ధ విగ్రహం కనబడింది. అది మధ్య ఆసియాలో తయారై పట్టివచ్చి కళాకృతులతో నిర్మయించారు.

సర్వేసు ఒకటి భారతీయ సంస్కృతి వ్యాప్తి గురించి, ఒకనాడు అది సాధించిన వ్యాప్తిని గురించి శ్రీ బుద్ధ ప్రకాశ్ రచించిన గ్రంథంలో నోళ్ళ అనకితాయకమైన వివరాలున్నాయి. దీన్ని హోషియార్‌పూర్‌లోని (పంజాబ్) విశ్వేశ్వరానంద వేదిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఇరవై రూపాయల వెల పెట్టి) ప్రచురించింది. భారతీయ సంస్కృతి వ్యాప్తి స్వభావాలను వేళలో పట్టిచూపేశారు.

భారతీయ పర్వతారోహకుల ఎవరెస్టు శిఖరారోహణ జ్ఞాపకచిహ్నంగా ఆగస్టు 15 వ తేదీన భారత ప్రభుత్వం విడుదల చేయనున్న తపాలా బిళ్ళ

ఇంకనూ విస్తరించగా, ఇంతకంటె మూడు రెట్లు తూర్పుకు అది ప్రాకింది కొరియా, జపాన్‌లతోనైనా అది ఆగలేదు; పసిఫిక్ సముద్ర గర్భంలోగల హవాయి ద్వీపులను సయితం అది ప్రభావితం చేసింది.

హెచ్. డి. క్వాట్రిచ్ పేర్కొన్న పాశ్చాత్య పండితులు పరిశోధనలప్రకారం వివిధకాలాలలో మొత్తం అయిదు వెల్లువలుగా భారతీయ సంస్కృతి అగ్నేయ ఆసియాను ముంచెత్తింది. ఎప్పుడు, ఎక్కడి నుంచి ఆ వెల్లువలు బయల్దేరినవో అయన కింది విధంగా వివరించారు. మొదటి వెల్లువ: క్రీస్తు తర్వాత రెండు, మూడు శతాబ్దాలలో అమరావతి (ఆంధ్రప్రదేశ్) నుంచి. రెండవ వెల్లువ నాల్గవ, అరవ శతాబ్దాల మధ్య గుప్త సామ్రాజ్యం నుంచి. మూడవ వెల్లువ 550-750 సంవత్సరాల మధ్య పల్లవ రాజ్యం నుంచి నాల్గవ వెల్లువ: 750-900 మధ్య పాల (రంగ) రాజ్యంనుంచి. అయిదవ వెల్లువ: తిరిగి పాల రాజ్యంనుంచే పదంద విధ్వంసం తర్వాత పన్నెండవ, పదమూడవ శతాబ్దాలలో.

చైనాకూడా ప్రాచీన దేశమే; అది కూడా ఒక మహాదేశమే. అయినా, దాని సంస్కృతికి భారతీయ సంస్కృతి తన్న వ్యాప్తి లేదు. పైపెచ్చు, భారతీయ సంస్కృతిద్వారా చైనా వ్యయంగా ప్రభావితమైంది. ఇందుకు ముఖ్య కారణాలు. ఇరుగు పొరుగు రాజ్యాలలో చైనా రేకెత్తిస్తూ వచ్చిన భయాందోళనలే కావచ్చు. బలప్రయోగంద్వారా అన్య దేశాలను కైవసం చేసుకొనగల స్తోమత తన కున్నట్టు భావించిన ఏ పక్షంలోను వాటికు రాజ్య మణ కు చైనా వంకోరించలేదు ఇంకుకు విన్నంగా భారతదేశం మహోన్నత స్థితిలో కూడా దూరాలను పోలేదు. దూరక్రమణలకు దాదాపు దిగలేదు. అర్జునుడు మధ్య ఆసియాను జయించినట్లు మహాభారతం పేర్కొంటున్నది. రఘువంశక్రవర్తి బాహ్లిక రాజ్యాన్ని కైవసం చేసుకున్నట్లు కాళిదాసు మహాకవి తన రఘువంశంలో వ్రాశారు. ఈ రెండు వంశమంచనలు కేవలం కవి కల్పనలే కావచ్చు. చంద్రుడనే ఒక రాజు పన్నెండు పుస్తకాలు దాటివెళ్ళి, మన దేశానికి వచ్చిమోత్తరంలో గల బాహ్లికరాజ్యాన్ని జయించినట్లు మెగాస్థెనీ కావనం వెబుతున్నది. కార్కోటక రాజు లలితాదిత్యుడు తన వచ్చిమోత్తర పరిహద్దులోగల ప్రాంతాలపై దండెత్తి వెళ్ళినా దక్షిణాదికికూడా చారిత్ర కారులు వ్రాసారు. తన జైత్రయాత్రలనే మన నవులు పౌరాణిక పాత్రలైన రఘువంశక్రవర్తికి, అర్జునుడికి అంటగట్టి వుండవచ్చు. కాగా, దక్షిణాదికి చెందిన చోళ రాజుల సింహళంపైన, శ్రీ విజయ సామ్రాజ్యంపైన దండెత్తి, వాటిని జయించి, కొద్ది కాలంపాటు పరిపాలించిన రహస్యం వారి తక్క సత్యమే. అయితే, వేల సంవత్సరాలకు పిమ్మట్టున్న భారతదరిత్రలో ఇవి చాలా చెరమ సంఘటనలు కావా?

భారతీయ సంస్కృతిని, దాని వైశిష్ట్యాన్ని గురించి, ఒకనాడు అది సాధించిన వ్యాప్తిని గురించి శ్రీ బుద్ధ ప్రకాశ్ రచించిన గ్రంథంలో నోళ్ళ అనకితాయకమైన వివరాలున్నాయి. దీన్ని హోషియార్‌పూర్‌లోని (పంజాబ్) విశ్వేశ్వరానంద వేదిక్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఇరవై రూపాయల వెల పెట్టి) ప్రచురించింది. భారతీయ సంస్కృతి వ్యాప్తి స్వభావాలను గురించి, ప్రపంచంపై దాని ప్రభావాన్ని గురించి తెలుసుకొనగోరేవారు, ఇతరులకు ముఖ్యంగా ప్రాచీనకాలంలో భారతీయుల సాహస సౌకర్య ప్రవృత్తులను గురించి తెలుసుకొనగోరేవారు— సరిశీలనగా చదవవలసిన గ్రంథమిది.

ఆకాశవాణిచే జానపదగేయాల సేకరణ

హైదరాబాద్, ఆగస్టు 12— ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాల వారు వివిధ ప్రాంతాలలో ప్రచారంలోవున్న సాంఘిక, జానపద గేయాలను సేకరిస్తారు. వీటిని రికార్డు చేసి వివిధ కార్యక్రమాలలో ప్రసారంచేస్తారు.

హైదరాబాదు, విజయవాడ కేంద్రాల సంయుక్త సలహాసంఘం సమావేశం ఇటీవల, ఇక్కడ జరిగింది. ఈ గేయాలను సేకరించి, ప్రసారం చేయాలన్న ఈ పథకం ఈ సమావేశం అంగీకరించింది.

కాశ్మీర్‌లో పరిస్థితి: రాష్ట్ర మంత్రివర్గం చర్చలు

శ్రీనగర్, ఆగస్టు 12— కాశ్మీర్ లో పాకిస్తాన్ తుండగుండా ప్రవేశించినందువల్ల ఉత్పన్నమైన పరిస్థితిని విస్తృత ఇక్కడ జరిగిన కాశ్మీర్ మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

పాక్ తుండగులను అన్వేషించి నిర్మూలించడంలో ప్రభుత్వానికి, భద్రతాదళాలకు ప్రజలు పూర్తితోడ్పాటు నివ్వాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.

బర్మీస్ కొండజాతులు అడ్డగించి పోతే...

ఢిల్లీపై జాపనీస్ దాడి జరిగివుండేదా?

గత ప్రపంచ యుద్ధ సమయంలో బ్రహ్మదేశపు కొండజాతులవారు అడ్డగించి వుండకపోతే జాపనీస్ సైనికులు ఢిల్లీపై దాడిచేసి వుండేవారని అప్పట్లో బ్రహ్మ గవర్నర్‌గావున్న సర్ రెజినాల్డ్ దోర్మన్-స

దస్తావేజుల విలువ తగ్గింపు కేసుల పట్టివేతకు కృషి

రిజిస్ట్రేషన్ శాఖ సూచనపై అదనపు సిబ్బంది నియామకానికి ప్రభుత్వ నిర్ణయం

కొత్త చర్యవల్ల వచ్చే అయిదు సంవత్సరాలలో 125 లక్షల మేరకు హెచ్చురాబడిరావచ్చునని అధికారవర్గాల అంచనా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12—

దస్తావేజుల రిజిస్ట్రేషన్లలో తక్కువ విలువ చూపుతూ స్టాంపు డ్యూటీ చెల్లించిన కేసులు కనుగొనడానికి అదనపు సిబ్బందిని ఇస్తే 1.25 కోట్ల రూపాయల అదనపు ఆదాయం తేగలమని రిజిస్ట్రేషన్ శాఖ హామీ ఇచ్చిందని నేడు శాసనసభలో రెవిన్యూ శాఖమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తెలియజేశారు.

దీనికి ప్రభుత్వం అంగీకరించిందని, అదనపు సిబ్బందిని నియమిస్తున్నదనీ ఆయన తెలియజేశారు.

1964-65 సంవత్సరంలో డిపార్టుమెంటు వారు తక్కువ స్టాంపు డ్యూటీ చెల్లించిన 14 వందల కేసులను కనుగొన్నారని, 820 కేసులపై చర్య తీసుకొన్నారని, అందువల్ల అదనంగా 55.825 రూపాయలు లభించాయని శ్రీ కె. జూపారెడ్డికి మంత్రి సమాధానం చెప్పారు.

ఈ శాఖలో పారితోషిక అనేదికి వ్యాఖ్యానించి ఉన్నదని, అందువల్ల ప్రభుత్వానికి ఆదాయంలో ఎక్కువనష్టం వస్తున్నదని చాలామంది సభ్యులు ఫిర్యాదు చేశారు.

అకస్మాత్తుగా తనిఖీలు చేయడం ద్వారా తమ శాఖపై గట్టిదృష్టి కలిగివుండాలని వారు సూచించారు.

గ్రామీణ ప్రాంతాలలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో మామూళ్ళ పేరుతో అందాలు పుచ్చుకోవడం పరిపాటి అయిందని, తనిఖీయాన్ని ప్రభుత్వ అధికారులను తీసుకువెళ్ళి భావగలమని కొందరు సభ్యులన్నారు.

మామూళ్ళస్వీకారం ఈ ఫీజు చేయడం ద్వారా తమ శాఖపై గట్టిదృష్టి కలిగివుండాలని వారు సూచించారు.

రిజిస్ట్రేషన్, మద్యనిషేధం, పబ్లిక్ వర్క్సు శాఖలలో అందరు ఇవ్వడాన్ని "మామూళ్ళు" అని ఏకీభవిస్తున్నారని ఆయన అన్నారు.

పబ్లిక్ వర్క్సు శాఖలో దీనిని "వరవం కెక్" అని పిలుస్తున్నారని మంత్రి అన్నారు.

శ్రీ టి. విశ్వనాథం: మంత్రి వివరాలన్ని పట్టివరలని మేము భావిస్తాం.

ప్రభుత్వం నష్టపడుతున్న ఆదాయాన్ని నష్టం చేయడానికి వీలుగా కొన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించడానికి ఒక కమిటీని నియమించాలని శ్రీ విశ్వనాథం చేసిన సూచనను పరిశీలించడానికి మంత్రి అంగీకరించారు.

పార్వతీపురం తాలూకాలో స్టాంపు కాగితాలు లభ్యంకావడంవల్ల దస్తావేజుల రిజిస్ట్రేషన్ దాదాపు ఎనిమిది నెలలు నిలిచిపోయిందని శ్రీ పోతు గుర్నయ్య ఫిర్యాదుచేశారు. మంత్రి వివరాలన్ని పరిశీలిస్తామని వాగ్దానం చేశారు.

"దక్షిణ"లో తీసుకుంటున్న రిజిస్టార్ అధికారుల ప్రభుత్వోద్యోగులను తీసుకువెళ్ళి చూపగలరని శ్రీ ఎ.రామచంద్రారెడ్డి తెలియజేశారు.

ఏజెన్సీ ప్రాంతాలలో ముద్రదారి పద్ధతిని రద్దు చేయడానికి ప్రభుత్వం రాష్ట్రపతి అనుమతి కోసం కృషిచేస్తున్నదని శ్రీ డి. కొండలరావుకు రెవిన్యూమంత్రి సమాధానం చెప్పారు. ముద్రదారుల స్వంత సాగులక్రింద నున్న భూములకు

(4 వ పేజీ తరువాయి)

శ్రీ హెచ్. వి.కామత్, శ్రీ హేమంతకుమార్ బసు మరి 16 మందిపైన నిన్న అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేట్ ఎదుట పోలీసు ఛార్జిషీట్ దాఖలు చేశారు.

విచారణ 14 వ తేదీకి వాయిదావేయబడింది.

పత్రికా సంపాదకుని అరెస్టుపట్ల విభ్రాంతి

స్థానిక దినపత్రిక ఎడిటర్ శ్రీ టి. జె. జార్జి అరెస్టువల్ల బీహార్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వారు తమ ఆశ్చర్యాన్ని ప్రకటించారు. వివిధ పత్రికా సంఘాలుకూడా ప్రకటించాయి.

ఆయనను వెంటనే విడుదల చేయాలని వారుకోరారు.

అఖిలభారత జర్నలిస్టుల ఎడిటర్ల సమావేశం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. జైన్ కూడా తన ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

ప్రధాని ప్రభృతులకు టెలిగ్రాములు

బీహార్ పరిస్థితిని మెరుగు పరచవలసిందిగా కోరుతూ ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు పోంగ్ రాష్ట్రమంత్రి, మొరార్జీదేశాయ్, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ సత్యనారాయణ సిన్హా, శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులకు శ్రీ మహామాయా ప్రసాద్ నిన్న టెలిగ్రాం పంపారు.

నిన్న జరిగిన కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎన్. యూ ప్రసంగిస్తూ పంపుసిద్రోహ శక్తులను ఎదుర్కొనడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగాఉందన్నారు.

అధికార ధాన్యాలలో అక్రమ వ్యాపారం చేస్తున్నవారిని, దొంగబిల్లులు చేస్తున్నవారిని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

విద్రోహుల చర్యలకు భూటాన్ ప్రభుత్వం తీవ్ర విరసన

గాంగ్‌టక్, ఆగస్టు 12— భూటాన్ విద్రోహులలో ఒకరు ఇటీవలచేసిన ప్రకటనలను భూటాన్ ప్రభుత్వం తీవ్రమైన విషయంగా పరిగణించినట్లు నిన్న ఇక్కడ అధికారవర్గాలు తెలియజేశారు.

భూటాన్ రాజు జిగ్మేదోర్జి వాంచుక్‌ను హత్యచేయడానికి జరిపిన ప్రయత్నం విఫలమైన నిమ్మట భూటాన్ విద్రోహి ఒకరు ఈ ప్రకటనలు చేశారు.

అట్టి అమిత్ర ప్రకటనలు, కార్యక్రమాలు భూటాన్ తిరిగి రావడానికి భవిష్యత్తులో తిరుగుబాటుదారులు చేయగల ప్రయత్నాలు విఫలం కావడానికే తోడ్పడగలవని వారు వ్యక్తం చేశారు.

భూటాన్ కల్లోలం వెనుక ఇండియా వున్నదని ఆరోపిస్తూ పదర్శకులైన భూటానీస్ వైతాళికులలో ఒకరైన బ్రిగేడియర్ దాంగ్పే ప్రకటన చేశారు.

ఈ విషయమై భూటాన్ ప్రభుత్వం త్వరలోనే ప్రకటన జారీ చేయగలదని అధికార వర్గాలు సూచించాయి.

దేవుని సొమ్ము దొంగలపాలు

హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 12— ఇక్కడకు మైలు దూరంలోగల మాజేరు రైల్వే గేట్‌వద్ద అంజనేయస్వామి దేవాలయంలో మొన్న దొంగలువడి ఒక గంట శతగోపురం, దీపారాధన స్తంభం మొదలైన వస్తువులు ఎత్తుకపోయారు. ఒక సంవత్సరం కిందట ఇదే ఆలయంలో దొంగలువడి కొన్ని రజత వస్తువులు వుద్దంగాడు మొదలైన వాటిని దొంగిలించుకు పోయారు.

ప్రజల విరాళాలతో, దాతల సహకారంతో చేయించిన వస్తువులు ఇలా పోతున్నందుకు భక్తులు ఆందోళన చెందుతున్నారు.

రాష్ట్రపతితో కాశ్మీర్ గవర్నర్ సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 12— కాశ్మీర్ గవర్నర్ డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకున్నారు.

తర్వాత ఆయన ప్రధాని శాస్త్రితో, హోం మంత్రి నందాతో కాశ్మీర్ పరిస్థితి గురించి చర్చించారు.



ఇండియాలో టర్కీ రాయబారిగా నియమితులైన శ్రీ ఫిక్రెట్ బెల్బెట్ తన అధికారపత్రాలను మొన్న ఢిల్లీలో రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు సమర్పించినప్పటి చిత్రం

కొల్లేరు ముంపు నివారణ: రచ్చ నిపుణుల నివేదిక

చీఫ్ ఇంజనీర్లు పరిశీలిస్తున్నట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12—

కొల్లేరు, పశ్చిమ కృష్ణాడెల్టా, గోదావరి సెంట్రల్ డెల్టాలోని కొన్ని చిన్న మురుగుపారుదల సమస్యలపై రచ్చనిపుణుడు తాత్కాలిక నివేదికను సమర్పించాడని, అది చీఫ్ ఇంజనీర్ల పరిశీలనలో కలదని పబ్లిక్‌వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ ఎ. పరేశ్వరరావు మరికొంతమంది అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన పై విధంగా చెప్పారు.

శ్రీ వంకా సత్యనారాయణ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ అసిస్టెంట్ ఇంజనీర్ల అమలుకు పెక్కు కోట్ల రూపాయల వ్యయం కాగలదని, ఆ నివారణలను పూనాలోని పరిశోధన సంస్థ పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

గోదావరిపై బరాజ్

గోదావరి నదిపై నిర్మించ సంకల్పించిన బరాజ్ వ్యయానికి సంబంధించిన అంచనాలను రూపొందిస్తున్నారని, దానిని ఎక్కడ నిర్మించాలన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మరొక అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

మూసీనదిపై వంతెనలు

హైదరాబాద్‌లోని మూసీనదిపై వంతెనలను వెడల్పుచేయడానికి 106 లక్షల రూపాయల వ్యయంకాగలదని అందనా వేసినట్టు శ్రీ మద్దారెడ్డి చెప్పారు. డబ్బు లభ్యమైనప్పుడు దశల వారీగా ఆ కార్యక్రమాన్ని చేపట్టగలమని మంత్రి వివరించారు.

న్యాయస్థానాల పునర్వ్యవస్థీకరణ

శ్రీ బాలకృష్ణయ్య ప్రశ్నకు న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానం చెబుతూ న్యాయస్థానాల పునర్వ్యవస్థీకరణ పరిశీలనలో కలదని అన్నారు.

అహోరాత్ర తత్వివయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు రాష్ట్ర కేటాయింపు లభించినదని, అయితే 75 వేల రూపాయల ప్రత్యేక సహాయం లభించినదని శ్రీ వి. వర్వేశ్వరరావు ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామ రెడ్డి సమాధానం చెప్పారు.

వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు

వ్యవసాయ కార్మికులకు నిర్ణయించిన కనీసవేతనాలు రాష్ట్రంలో సమర్థంగా అమలు జరగలేదని శ్రీ ఎన్. మోహనరావు మరికొంతమంది అడిగిన ప్రశ్నకు కార్మికమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి సమాధానంచెప్పారు. ఎక్కువ విస్తీర్ణం వుండడమే దీనికి కారణమని ఆయనఅన్నారు.

ఫ్యాక్టరీలలో ఇన్‌స్పెక్టర్లను నియమించడం సాధ్యంకాదని, జిల్లా స్థాయిలో ఇన్‌స్పెక్టర్లనునియమించాలనుకల్పించామని మంత్రి చెప్పారు. వచ్చే ఏడాది కనీస వేతనాలు సవరించనున్నట్టు ఆయన వెల్లడించారు.

రేపల్లె భూమితనఖా బ్యాంకి

రేపల్లె, ఆగస్టు 12— రేపల్లె తాలూకాలో తనఖా బ్యాంకి డైరెక్టర్ల పదవీ కాలం వచ్చే సంవత్సరం జూలై ఆఖరువరకు వుంటుందని బ్యాంకు డైరెక్టర్ శ్రీరామానాయుడు అంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమోదించి, కాలపరిమితిని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

నైజీరియా న్యాయశాఖ మంత్రి మెక్సికో ఇండియా కందర్శనకై ఆగస్టు 14 వ తేదీన న్యూఢిల్లీ దర్శిస్తారు.

తేయాకు తోటల కార్మికులు: ఆగస్ట్ 15 వ తేదీన విడుదల కానున్న తపాలా బిళ్ళ

కలకత్తాలో చిన్నకారుతో ట్రక్కు ఢీ

అయిదుగురి దుర్మరణం: 16 మందికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 12— నిన్న సాయంత్రం ఇక్కడ రాజా దినేంద్రనాథ్ వీధిలో ఒక ట్రక్కు ఒక స్టేషన్ దాటిపోతూ ఒక పెంపోతోపాటు ఒక చిన్నకారుతో ఢీకొన్న అనంతరం బాటసారుల మీదుగా పోగా అయిదుగురు వ్యక్తులు మరణించారు. 16 మందికి గాయాలు అయినాయి.

గాయపడిన వారందరిని ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. వీరిలో ఒకస్త్రీ కూడా వున్నది. ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చుకున్నారు.

ట్రక్కు డ్రైవరు తన శకటాన్ని వదలి పారిపోయాడని పోలీసులు తెలియజేస్తున్నారు.

చిన్నకారుకు పెంపోతో కూడా బాగా నష్టం వచ్చినాయి. ట్రక్కు మొదట స్టేషనరీ పెంపోతో ఢీకొని రోడ్డుమీద నడుస్తున్న అయిదుగురి మీదుగా పోయిందని, తరువాత చిన్నకారుతో ఢీకొన్నదని అప్పుడు మళ్ళీ 12 మంది మనుష్యులమీదుగా పోయిందని పోలీసులు తెలియజేశారు. వీరిలో ఒక మహిళకూడా ఉందని పోలీసులు తెలియచేస్తున్నారు.

అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ చట్టం సవరణ అర్డినెన్సును సవాలు చేస్తూ దాఖలు చేసిన రిట్ పిటిషన్లను ఆగస్టు 11వ తేదీన సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచి ముందు ఉపసంహరించుకున్నట్టు న్యూఢిల్లీ వార్త.

నాల్గవ ఫైనాన్స్ కమిషన్ నివేదికపై కేంద్రం నిర్ణయాలు

త్వరలోనే ప్రకటన సంభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 12— నాల్గవ ఫైనాన్స్ కమిషన్ తన నివేదికను ఆగస్టు 18 వ తేదీన రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

ఈ నివేదికపై కేంద్రప్రభుత్వం త్వరలోనే నిర్ణయాలను తీసికొనగలదని భావిస్తున్నారు.

జాతీయాభివృద్ధిమండలి సెప్టెంబర్ 6, 7 తేదీలలో సమావేశమై పంచవర్షప్రణాళిక లక్ష్యాలపై చర్చించి ఆమోదించుకుంటుంది.

నాల్గవ ఫైనాన్స్‌కమిషన్ నివేదికను ఆమోదించిన పక్షంలో రాష్ట్రాలకు కేంద్రం నుంచి రాగల అదనపు నిధులను గురించి కొత్త కమిషన్ పంచవర్షప్రణాళిక లక్ష్యాలపై జాతీయాభివృద్ధి మండలి వాస్తవదృష్టితో సమాలోచనలు సాగించడానికి వీలుగా కేంద్రం నిర్ణయాలను తగినంత ముందుగానే ప్రకటిస్తారని భావిస్తున్నారు.

ఆదాయంపన్నులో రాష్ట్రాల వాటాను 66 2/3 శాతంనుంచి 75 శాతానికి పెంచాలని కమిషన్ సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది.

ఎక్సయిజ్ సుంకం వంటి పద్దతులలోకూడా మార్పును ప్రవేశపెట్టాలని వారు సూచించారు. ఇప్పటివరకు 38 వస్తువులతో కాక మొత్తం 68 వస్తువులలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని వారు ప్రతిపాదించారు.

ఈ నివేదికను ఆమోదించినప్పుడు కేంద్రంనుంచి రాష్ట్రాలకు రాగల అదనపు సహాయం గురించి ఇప్పుడే ఖచ్చితంగా తెలుపవేయడం సాధ్యం కాకపోయినప్పటికీ అటి సహాయం 500 కోట్లకుపైగా వుండవచ్చునని భావిస్తున్నారు.

రామన్న ఆయిదేళ్ళలో రాష్ట్రాలలో ప్రణాళికేతర వ్యయాన్ని సమకూర్చుకొనడానికి అవలంబించవలసిన మార్గాలను సూచించడం కమిషన్ సిఫారసుల లక్ష్యం.

చతుర్థ ప్రణాళికలో 23 లక్షల టన్నుల ఎరువులు

న్యూఢిల్లీ, ఆగస్టు 12— చతుర్థ ప్రణాళికలో ఎరువుల అవసరాలు [illegible] ప్రత్యేక సమావేశంలో [illegible] జరిగాయి.

ఈ సమావేశానికి [illegible] దూరశాఖ, కేంద్ర [illegible] టి. టి. కె. వి. [illegible] హనుమయ్యా, [illegible] హాజరైనారు.

చతుర్థ ప్రణాళికలో సుమారు 23 లక్షల టన్నుల మేరకు ఎరువులను ఉత్పత్తిచేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

అస్సాం గ్రామాలపై నాగవిద్రోహుల దాడి

షిల్లాంగ్, ఆగస్టు 12— సాయుధులైన నాగవిద్రోహులు రెండు మూడుగా చెప్పబడ్డ అస్సాంలో ప్రవేశించి, నాగరూమి పరిసరాలలోవున్న శివసాగర్ జిల్లాలోని రెండు గ్రామాలపై కాల్పులు జరిపారని విన్న ఇక్కడ అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

తోర్లబ్‌కు సుమారు 15 మైళ్ళదూరంలోవున్న గోహోరోచోవా, తోర్లాన్ అనే గ్రామాలలో జరగవిద్రోహులు దోపిడీకి జరిపారు. నాల్గు ఇళ్ళను తగులబెట్టారు. ఒక గ్రామస్థుని చంపి తుపాకి లాక్కొని పోయారు.

బీహార్ ప్రభుత్వోద్యోగుల సంఘం కార్యవర్గం ఆగస్టు 11 వ తేదీన సమావేశమై తమ జీతాల స్కేల్స్‌ను సవరించాలన్న కోర్కెను సాధనకై ప్రారంభించదలచిన ప్రత్యక్ష కార్యక్రమం వాయిదా వేయడానికి నిశ్చయించినట్టు పాట్నా వార్త.

సొమ్ము వస్తూవుంటుంది
...పోతూవుంటుంది
కాని స్టేట్ బ్యాంక్‌వల్ల
సొమ్ము వస్తూ వుంటుంది
...పెరుగుతూవుంటుంది

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందలి మీ ఆదాయం మీకోసం మీ భవిష్యత్తును కాపాడుతుంది. మీరు విద్యాసమందున్నా లేక పనిచేయుచున్నా మీ ఆదాయము సంపాదించును. చెక్కుల మూలకంగా నడవబడే ఒక సేవింగ్స్ ఎక్కౌంటును ప్రారంభించండి.

తక్కువ మన్నుంతో మీకు చేతిలో ఎక్కువ సొమ్ము వుండును. కనుక మీరు ఎక్కువగా ఆదాచేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఇచ్చే ఇంతకు ముందెన్నడూ ఇవ్వియుండని అత్యధిక రేట్లప్రకారం వడ్డీనితీసుకోండి.

ఫిక్సెడ్ డిపాజిట్లవల్ల
రెండవ రాబడిని సంపాదించండి

మీరు ఫిక్సెడ్ డిపాజిట్లయందు మీ ఆదాయమును వుంచకానే పక్షంలో రెండవ రాబడిని సంపాదించుటకు మీకు మేము తోడ్పడగలము. అత్యధిక వడ్డీ 7% స్వీకరించండి. మా వద్దకు రండి...మీ సొమ్ముమీకు ఎక్కువగా సంపాదించునట్లు చేయుదుము.

సేవింగ్స్ ఎక్కౌంట్లు :- ... 4% వరకు
ఫిక్సెడ్ డిపాజిట్లు :- ... 7% వరకు

కోరికపై వడ్డీ రేట్లకు సంబంధించిన పూర్తి వివరాలు

సర్వీసుకు స్టేట్ బ్యాంక్

Ad.No. 22-2010-74

ఫరాకా బారేజి విషయంలో పాకిస్తాన్ వితండవాదం

గంగా జలాలపై వారికి ఎట్టి హక్కు లేదని కేంద్రమంత్రి కె. ఎల్. రావు స్పష్టీకరణ

అనుకొన్నప్రకారం 1970-71 నాటికి నిర్మాణం పూర్తికాగలదట

న్యూఢిల్లీ, ఆగస్టు 12—

ఫరాకా ప్రాజెక్టు మూలవిధానాన్ని అమలుపరుస్తున్న తీరును మార్చబోమని కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ పత్రికావిలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ప్రభుత్వం కన కార్యక్రమంతో ముందుకు సాగుతుందన్నారు.

ఫరాకా ప్రాజెక్టువిషయంలో పాకిస్తాన్ మొండి వైఖరి వివరించడానికి వీలులేదిగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు పాకిస్తాన్‌లో వరదలు తగ్గించడానికి ఉపకరిస్తుందన్నారు.

ప్రాజెక్టు నిర్మాణ కార్యకలాపాలలో 40 శాతం పని పూర్తి అయిందని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

1970-71 నాటికి ఈ ప్రాజెక్టు అన్ని విధాల పూర్తి కాగలదని డాక్టర్ రావు ఆశిస్తున్నారు.

కలకత్తారేవుకు రద్దుడీపీ ప్రమాదంనుంచి రక్షించడానికి ఈ ప్రాజెక్టు నిర్వహణను చేపట్టారని మంత్రి వివరించారు.

గంగానదిపై ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఇది భారతీయులకు పవిత్రమైనది. పాకిస్తాన్ నుంచి వచ్చేనీరు అరశాతంకన్నా తక్కువ. అలాంటి పరిస్థితులలో ఇట్టి విచిత్రమైన అభ్యంతరాలను ఏదేశమైనా తెలియ చేయడం ఊహించరానిదిగా ఉందన్నారు.

కలకత్తారేవు హుగ్లీనది ఎడమతీరాన కలదన్నారు. రేవుకు పనుదానికి మధ్యగల రాగరతీ-హుగ్లీ నావిగేషన్ చానల్‌తో ఇనుక మేటలు వేసి ప్రమాదం ఏర్పడిందన్నారు. దీనివల్ల వెంటనే అరికట్టకపోతే కలకత్తా రేవు ప్రమాదానికి లేకుండా పోతుందన్నారు.

పాకిస్తాన్‌కు గంగానదీ జలాలపై ఎట్టి హక్కు లేదని డాక్టర్ రావు పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మజూరు చేసినమొత్తం 68 కోట్ల రూపాయలని, పెరుగుతున్న ధరలదృష్ట్యా ఈ నిర్మాణ వ్యయం మారుకోట్ల రూపాయలవరకు పెరగవచ్చునని డాక్టర్ రావు అన్నారు.

హైదరాబాదుకు బాలల రైలు

రైల్వేమంత్రిత్వ శాఖచే బహుమతి

హైదరాబాద్, ఆగస్టు 12. స్థానిక నెహ్రూ జూలాజికల్ పార్కుకు రైల్వేమంత్రిత్వ శాఖవారు బాలలరైలును బహుమతిగా పంపారు. ఈ రైలు మార్గంలో సొరంగాలు, బ్రిడ్జిలు, చిన్న స్టేషనులు ఉంటాయి.

ఇటీవల ఇక్కడ జరిగిన పార్కు సలహా సంఘం సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి అధ్యక్షత వహించారు. రైతుమార్గంవద్దే నిర్మాణాలు సెంట్రల్ రైల్వే అధికారుల సహకారంతో నిర్వహిస్తారు. జూలాజికల్‌పార్కులో ఒకఆదునిక అభ్యర్థియంను మత్స్య శాఖ వారు ఏర్పాటు చేస్తారు.

పార్కును ఆకర్షణీయంగా చేయడం కోసం హెచ్చు సంఖ్యలో దేశీయ, విదేశీయ జంతువులను సేకరించాలని నిర్ణయించారు.

సాధించిన అభివృద్ధిని సంఘం సమీక్షించి, తన సంతృప్తిని ప్రకటించింది ఈ ఏడాదికి ఒక లక్ష రూపాయలను అనుగా కేటాయించాలని నిర్ణయించారు.

మద్రాసు నీటి కార్పొరేషన్ పరిపాలనను పటిష్టం చేయడానికి తగుదర్యలను తీసుకొనడానికి వీలుగా కార్పొరేషన్ చట్టం స్థానే సమగ్రమయిన బిల్లును ప్రతిపాదించే విషయాన్ని మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వ్యవసాయాభివృద్ధికి పారిశ్రామిక, వాణిజ్య వర్గాల తోడ్పాటు

—కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 12—

ఆహారోత్పత్తిని తక్షణమే పెంచడానికి ప్రభుత్వం రూపొందించిన కొత్త విధానాన్ని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు వివరించారు. వ్యవసాయాభివృద్ధిలో ప్రధానపాత్ర నిర్వహించవలసిందిగా ఆయన ప్రయివేటు పారిశ్రామికులకు, వ్యాపారులకు విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్ర వ్యవసాయ సదస్సుకు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తూ మన దేశపరిస్థితులను తీర్చడానికి తగినంత ఉత్పత్తిని మనం సాధించడానికిగల సమస్యలు మాత్రమే ఆహార సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించుకోవగలమని అయన ఉద్ఘాటించారు.

ఈ మహత్తర లక్ష్య సాధనకు రాబోవు సంవత్సరాలలో మొత్తం దేశం తన శక్తి యుక్తులను ఇటువైపు మళ్ళించాలని ఆయన ఉద్బోధించారు.

కేంద్ర మంత్రివర్గం సమావేశానికి హాజరయ్యేందుకు శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీలోనే వున్నందుకల్లా కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ ఆయన ప్రసంగాన్ని చదివారు.

ఒక రోజు జరిగే ఈ సదస్సును మహారాష్ట్ర వాణిజ్య మండలి ఏర్పాటు చేసింది. ఈ సదస్సులో రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కమిత్తం వాణిజ్య మండలిలో ప్రత్యేక విభాగంగా వ్యవసాయ సమితి ఏర్పాటుకు గురించి చర్చిస్తారు. ఈ మండలికి ఈవరకే పారిశ్రామికాభివృద్ధి మండలి ఒకటి వుంది. అది నాలుగు సంవత్సరాలనుంచి పని చేస్తున్నది.

ఈ సదస్సుకు నగరంలోని వాణిజ్య ప్రముఖులు, వంద మందికిపైగా వ్యవసాయదారులు హాజరైనారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తన ప్రారంభోపన్యాసంలో వ్యవసాయాన్ని ఆధునికీకరణ చేయడంలో అత్యుదయ రైతులు నిర్వహిస్తున్న పాత్రను ప్రశంసించారు.

వారిక్షేమానికి గుర్తింపునుగాను, వారికి మంచి ప్రోత్సాహమివ్వడానికి కేంద్ర ప్రభుత్వం విస్తృత కార్యక్రమాన్ని రూపొందించినదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ప్రకారం ఉత్తమస్థాయిలోనున్న రైతులను బహుమతులిచ్చి ప్రత్యేకంగా గౌరవించడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ పథకాన్ని రాష్ట్రాలకు కూడా పంపినట్టు ఆయన తెలియజేశారు.

వ్యవసాయ రంగంలో సవాలును ఎదుర్కొనడానికి అత్యల్ప కాలంలో-అనగా సంవత్సరంలో — ఉత్పత్తిని పెంచవలసి వున్నదని ఇందుకు గాను వంటలలో సాంద్ర వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడం జరిగినదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ పథకం క్రింద ధాన్యం, గోధుమ పంట ఎకరానికి కనీసం టన్నువరకు పెరగగలదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

పాట్నాలోకి రాకుండా రాజనారాయణ్‌పై ఆంక్ష

బీహార్‌లోని మూడు పట్టణాలలో కర్ఫ్యూ

పాట్నా, ఆగస్టు 12—

బీహార్ ప్రభుత్వం రాష్ట్రంలోగల పరిస్థితి దృష్ట్యా నిన్న రాత్రి ఉత్తరప్రదేశ్ నుంచి ఇక్కడకు వచ్చిన సోషలిస్టు నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్‌ను పాట్నాలో ప్రవేశించకుండా నిషేధిస్తూ ఉత్తర్వు చేసింది.

రాష్ట్ర మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ శంకర్ గంగూలిని పోలీసులు అరెస్టు చేశారు.

బీహార్‌లో ప్రశాంతి

ఈ రోజు ఉదయం వరకొందు గంటల వరకు ఎక్కడ కొత్తగా సంఘర్షణలు జరిగిన వార్తలు రాలేదు.

నేటి ఉదయం సూర్యోదయమైనప్పటి నుంచి కర్ఫ్యూను తీసివేశారు.

పరిస్థితి మెరుగైన తరువాత పాట్నా, ముజఫర్‌పూర్, రాంచీలలో రాత్రి కర్ఫ్యూను తీసివేస్తారని అంతవరకు ప్రత్యక్షం కొనసాగుతున్నదని తెలిస్తున్నారు.

సంచారదోషత్తుల గూండా తర్కలను, పాకిస్తాన్, చైనా, అమెరికాల రోరణులను ఇక్కడ నిన్న సాయంత్రం సమావేశపై 28 రిజర్వుడ్ బి. ఎస్. టి. యు. పి. అనుబంధ ట్రేడ్ యూనియన్ల వారు బహిరంగపరిచారు.

కార్మిక సంక్షేమ నిధికి 150 వేలు

వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీచే బహూకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు12—వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ అధ్యక్షులు శ్రీ ఎన్. వి. సేన్ కార్మిక సంక్షేమనిధి ట్రస్టుకు రు ఒక లక్ష 50 వేలను ఒక చెక్కును బహూకరించారు.

ట్రస్టు తరపున కంపెనీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ కె రామస్వామి చెక్కును స్వీకరించారు. కంపెనీ కార్మికులు, యజమానుల మధ్య ఒక ఒడంబడిక సంతకాలు సందర్భంగా మొన్న ఇక్కడ జరిగిన సభలో చెక్కు బహూకరణ జరిగింది.

శ్రీ సేన్ మాట్లాడుతూ, ఒడంబడిక కుదరడం ఒక విశిష్ట సంఘటన అన్నారు.

ఈ ఒడంబడిక ప్రకారం కార్మికునికి వెలకు కనీస ఆదాయం రు 180, గరిష్ఠ ఆదాయం నుమారు రు. 700 ఉంటుంది.

కరువు భత్యంలో కొంత భాగాన్ని మూల వేతనంతో కలపనున్నారు.

ఒక స్థోత్సుమప్రాంతంలో మేనేజ్‌మెంట్ కార్మికులకు తోడ్పడిందని శ్రీ సేన్ అన్నారు. ఒక సహకార పరపతి సంఘాన్ని కూడా ఏర్పరిచారు.

ఒడంబడిక కుదరడంలో సహకరించినందుకు మేనేజ్‌మెంటుకు, ముఖ్యంగా శ్రీ సేన్‌కు ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ శ్రీ ఎన్. కె. వస్త్రానంద్ కృతజ్ఞత తెలిపారు. ఇట్టి ఒడంబడిక జరగడం క్రెడిట్ యూనియన్ ఉద్యమంలో అరుదైన సంఘటన అన్నారు. సంప్రదింపులు జరిగిన తరువాత మూడు రోజులలోనే ఒడంబడికపై సంతకాలు జరిగాయి. వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ ఉద్యోగుల సంఘం స్వతంత్రమైనదని. ఏ రాజకీయ పార్టీతోను దానికి సంబంధంలేదు. సంఘం కార్యవర్గం వజ్యులు కంపెనీ ఉద్యోగులే.

హోమ్, కార్మిక శాఖ రెండవ కార్యదర్శి శ్రీ ఎన్. ఎ. అయ్యంగార్ ఈ సభకు హాజరయ్యారు. మేనేజ్‌మెంట్, కార్మికుల మధ్య సహకారానికి ఈ ఒడంబడిక మంచి ఉదాహరణ అన్నారు. పారిశ్రామిక సంబంధాల విషయంలో ఇది ముఖ్యమైన సంఘటన అన్నారు.

పాక్ ఎత్తుగడలు

చైనా ధోరణిలో వున్నవని ఇందిరాగాంధి విమర్శ

శ్రీనగర్, ఆగస్టు 11— పాయుధులైన దుండగులను పరిహద్దుల ఉల్లంఘనకు పంపడంతో పాకిస్తాన్ అనుసరిస్తున్న వక్రత 'చైనా వక్రతలోని పోలియున్నదని కేంద్ర మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ విమర్శించారు.

భారత దేశంలోని ఈ ప్రాంతంలో శాంతి భద్రతలకు భంగం కలిగించడమే పాకిస్తాన్ లక్ష్యమని ఆమె స్పష్టంచేసి ఈ ఎత్తుగడలను భగ్నపరచడానికి మనకు తగినంత సైన్యం ఉన్నదని అన్నారు.

ప్రజలలో భీకరభావాన్ని కల్గించాలని దాన్ని గొడ్డాడానికై రాత్రి వేళలలో విద్రోహ చర్యలకు పాక్ దుండగులు పాల్పడుతున్నారని, బహిరంగంగా రావడానికి వారికి ధైర్యంలేదని ఆమె విమర్శించారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడంలో సైనికులకు తోడ్పడంలో స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు చూపుతున్న ధైర్య సాహసాలను ఆమె అభినందించారు.

"ఏనోడవు పన్ను పెంచరాదు"

సినిమా ప్రదర్శకుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు12—ఆంధ్రప్రదేశ్ ఏనోడవు పన్ను చట్టాన్ని సవరించాలనే ప్రతిపాదనపై సినిమా ప్రదర్శకుల సంఘం తన ఆందోళనను వెలిబుచ్చింది.

పన్నుల భారాన్ని ఇంకా పెంచితే సినిమా పరిశ్రమ దెబ్బతింటుందని, రీజనరేటి అంశంపాటులో వున్న సినోద సౌకర్యం లేకుండా పోతుందని ఈ సంఘంవారు వివరించారు.

హైదరాబాద్‌లో జరిగిన జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షుల సమావేశంలో పి. సి. సి. కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి ఉపన్యసిస్తున్న దృశ్యం. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి, కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

హైదరాబాద్‌లో రెండు సార్లు విద్యార్థులపై లాఠీ చార్జీలు

(1 వ పేజీ తరువాయి)

అవస్థితిని అదుపు చేయడానికి బలవంతంగా లోపలికి వెళ్ళవలసి వచ్చిందని శ్రీ విక్టర్ అన్నారు.

హాస్టల్‌లో ప్రవేశించిన పోలీసులు తమ వెంట రైఫిళ్లు తీసుకొని వెళ్ళారన్న మాట నిజంకాదని శ్రీ విక్టర్ పేర్కొన్నారు.

హాస్టల్‌లో ఉన్న ఒక విద్యార్థి రువ్విన రాయి తగిలి ఒక పోలీసు కానిస్టేబుల్ స్పృహతప్పి పడిపోయాడని. హైదరాబాద్ జిల్లా పోలీసుసూపరింటెండెంటు శ్రీ పవిత్రన్ అన్నారు.

మరో రిజర్వు పోలీసు ఇన్‌స్పెక్టర్‌కూడా గాయపడ్డాడని, ఒక పోలీసు జీపు మంటు అగ్గాజు దెబ్బతిన్నాయని ఆయన వివరించారు.

రాళ్ళు కర్రలు చేత బూనిన విద్యార్థులకు ఆర్మీ వజ్రుకున్న పోలీసులకు మధ్య దాదాపు ప్రత్యక్ష పోరాటమే జరిగిందని శ్రీ పవిత్రన్ పేర్కొన్నారు.

సుమారు 200 మంది (వీరు యూనివర్సిటీ విద్యార్థులు కాదు) అర్ట్సు కాలేజి లోకి బలవంతంగా ప్రవేశించడానికి ప్రయత్నించిన సందర్భంలో కొట్లాట చెలరేగినట్లు పోలీసు అధికారులు చెప్పారు.

విద్యార్థులను "బి" హాస్టల్ వార్డెన్ అదుపుచేయలేని పరిస్థితిలో పోలీసులు జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఈ సంఘర్షణలలో 24 మంది విద్యార్థులను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు.

ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు పోలీసు ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే ఆసుపత్రిలోచేర్చారు.

ప్రస్తుతం యూనివర్సిటీ విద్యార్థి శ్రీ జవహర్ అనే యువకుడు పోలీసులు "బి" హాస్టల్‌లోకి ప్రవేశించినప్పుడు- వారిని చూచి, హాస్టల్‌లోని ఒక గది కిటికీలోనుంచి బయటకు దూకాడని. అప్పటికి గాయాలు తగిలినవని పోలీసు సూపరింటెండెంట్ తెలియజేశారు.

అదేసమయంలో హాస్టల్‌వున్న ఒక అమెరికన్ విద్యార్థికూడా పోలీసులు బయటకు గెంటివేసి వుండవచ్చునని పోలీసు అధికారి చెప్పాడు.

"అంధ్రజ్యోతి" ప్రతినిధి 'బి' హాస్టల్‌పందర్శించి గదుల తలుపులు విరిగిపోయి వేదివుండడాన్ని, విరిగిన కర్రలను చూశాడు.

పోలీసులు తమవద్ద వున్న రైఫిళ్ళను తిరగవేసి దాదిసంపుటల్లో తలుపులు పగిలిపోయినవని హాస్టల్‌లోవున్న ఒక విద్యార్థి నాయకుడు చెప్పాడు.

విద్యార్థులను పోలీసులు నిర్దాక్షిణ్యంగా లాఠీలతో కొట్టారని, ఈ పని చేయవద్దని వారిందు కోయిన హాస్టల్ వార్డెన్ మరుకూడా పోలీసులు నేలమీదకు నడ్రోశారని విద్యార్థి నాయకుడు తెలిపాడు.

హాస్టల్‌లో వున్న అమెరికన్ విద్యార్థిని పోలీసులు లాఠీలతో కొట్టారని అతను అరోపించాడు.

శ్రీ జవహర్ అనే విద్యార్థి యూనివర్సిటి బి. ఎ మొదటి సంవత్సరం చదువుతున్నాడని ఈ విద్యార్థిని పోలీసులు హాస్టల్ మొదటి అంతస్తులోని కిటికీలో నుంచి క్రిందికి నడ్రోశారని శ్రీ జవహర్ తీవ్రంగా గాయపడడమేగాక ఇప్పటికి స్పృహ తాలేదని విద్యార్థి నాయకుడు చెప్పాడు.

శ్రీ రంగారెడ్డి అనే మరొక బి. ఎ. మొదటి సంవత్సరం విద్యార్థిని పోలీసులు లాఠీలతో దాడిచేయగా దాదిపోకారని అతడు తీవ్రంగా గాయపడ్డాడని విద్యార్థి నాయకుడు పేర్కొన్నాడు

200 మంది విద్యార్థులు నేటి ఉదయం వదకొండు గంటలకు అర్ట్సుకాలేజీలోకి ప్రవేశించాలని కోరగా కాలేజి ప్రిన్సిపాల్ అందుకు అంగీకరించక, విద్యార్థులను లాఠీచార్జి జరిపి వెళ్ళగొట్టవలసిందిగా పోలీసులను కోరారని అతడు పేర్కొన్నాడు.

"తిరిగి వెళ్ళడానికి బస్సులు లేవు. హాస్టల్‌లోకి వెళ్ళి కొంతసేపు వుండడానికి అనుమతి కోరగా దాన్నికూడా పోలీసులు నిరాకరించారు. ఉభయ పక్షాల మధ్య సంఘర్షణ చెలరేగింది. విద్యార్థులు రాళ్ళు, పోలీసుల లాఠీలు ప్రయోగించారు. బి హాస్టల్‌లో ప్రవేశించిన విద్యార్థులను పోలీసులు నిర్దాక్షిణ్యంగాను, పిచ్చిగాను రహితంగాను లాఠీలతో కొట్టారు." అని విద్యార్థి నాయకుడు చెప్పాడు.

యూనివర్సిటీ ఆవరణలో ఇప్పుడు ప్రశాంత పరిస్థితి నెలకొంది. నగరంలోని వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో యూనివర్సిటి వైస్-చాన్సలర్ సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నారు.

ఈ సమావేశం నేటి సాయంత్రం జరుగుతుంది. విద్యార్థినాయకులు తమవైపున వివరించడానికి నేటి సాయంత్రం పత్రికాగోష్ఠి జరుపుకున్నారు.

ఆంధ్ర ప్రాంతం కౌల్దారీ రక్షణబిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 12— ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) కౌలుదారుల, రైతుల రక్షణ (సవరణ) 1965 బిల్లును నిన్న శాసనసభ ఆమోదించింది.

కౌలుదారుల రక్షణ కాలాన్ని 1960 వరకు పెంచాలని ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

ఈ రక్షణను 1967 వరకు పెంచాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన మాట నకు రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అంగీకరించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ పి. రాజగోపాల నాయుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. విశ్వేశ్వరరావు ఈ బిల్లుపై మాట్లాడారు.

మంత్రి చర్చకు జవాబిస్తూ, జాయింట్ సెలక్ట్ కమిటీ సమగ్ర కౌలుదారీ బిల్లును పరిశీలనకై ప్రాంతీయ సంఘానికి పంపించవలసి చెప్పారు.

శ్రీ హరిబాబు మృతికి సంతాపం

గుడివాడ, ఆగస్టు 1— 2 మద్రాస్ తమిళ చిత్ర పరిశ్రమలో "మేకప్ ఆర్టిస్టుగా పనిచేసి ప్రఖ్యాతి గాంచిన శ్రీ హరిబాబు మృతికి తమ గాఢ సంతాపం తెలియజేస్తూ మేకప్ ఆర్టిస్టు శ్రీ తుమ్మలపల్లి ప్రకాశరావు నేడు ప్రకటించారు.

చిత్తూరులో అనావృష్టి పరిస్థితి

హైదరాబాద్, ఆగస్టు 12— చిత్తూరు జిల్లాలో వర్షాభావంవల్ల మెట్టపైకలన్ని దెబ్బతిన్నాయి. అనావృష్టి పరిస్థితులు ఏర్పడినాయి. రాయల సమాయంతో వేసిన పైరులుకూడావాడిపోతున్నాయి.

శ్రీ టి. బాలకృష్ణయ్య ఇంకా పలుగురు నాయకులు పత్యులు ముఖ్యమంత్రిని సమర్పించిన ఒక విజ్ఞప్తి పత్రంలో తక్షణమే వారి ని ఈ తన్నకి నుండి రక్షించే చర్యలు తీసుకొని అదుపుకోవాలని అన్నారు.

చిత్తూరు జిల్లా కరువు పరిస్థితులను ఎదుర్కొంటుందని, బాలామంది ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని. వ్యవసాయకార్యక్రమాలు ఆగిపోవడం మూలంగా వ్యవసాయ కూలీలు నిరుద్యోగులై ఉపవాసాలు చేస్తున్నారని వీరు విజ్ఞప్తిలో తెలిపారు.

పశువులకు గ్రాసం గూడా తగినంతగా లేదని వారు అన్నారు.

అందుచేత ప్రభుత్వం తక్షణచే చన్నసిద్ధ పనుల కార్యక్రమాలు చేపట్టాలని. ఇప్పటున్న టా పులను యింకా లోతు చేయించడంతో పాటు క్రొత్తవాటిని నిర్మించి యివ్వాలని, కూలీలకు పని, కల్పించాలని కరువు రోజు ప్రారంభించాలని రైతులకు వ్యవసాయ కార్మికులకు తక్కువ వ్యవధి ఋణాలు మంజూరు చేయాలని వారా విజ్ఞప్తి పత్రంలోకోరారు.

ముఖ్యమంత్రి పరిస్థితిని సానుభూతిగా పరిశీలించగలరని హామీ యిచ్చారు.

శ్రీ పానుగంటి శతజయంతి

పిఠాపురంలో సన్నాహాలు

పిఠాపురం, ఆగస్టు 12— శ్రీ పానుగంటి లక్ష్మీ నరసింహారావు శతజయంత్యుత్సవం పెద్ద ఎత్తున జరపడానికి ఇక్కడ చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో విద్యా సంస్థలలో ఆయన రచనలపై వ్యాసాలు వ్రాయించి, పోటీలు జరిపి బహుమతులివ్వడానికి, ఆయన వంశ్యరణ సంచికను వెలువరించడానికి తగు ప్రయత్నాలు చేస్తున్నారు.

"రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐక్యత హర్షదాయకం"

కేంద్ర మంత్రి సంజీవరెడ్డి అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12—

రాష్ట్ర కాంగ్రెస్‌లో కన్పిస్తున్న ఐకమత్యం హర్షదాయకమని కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సమావేశంలో పేర్కొన్నారు.

తీర్మానాలను పి. సి. సి. ఆమోదించిన అనంతరం కేంద్ర మంత్రి సంజీవరెడ్డి పత్యులను ఉద్దేశించి ప్రసంగించారు.

అయితే జిల్లాల లో వ్యక్తమైన విభాదాలు ఏదైనా తల ఎత్తితే వాటిని సామరస్యంగా పరిష్కరించడంపై దృష్టిని కేంద్రీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు, కొందరు జిల్లా నాయకులు ఈ సమస్యపై దృష్టిని కేంద్రీకరిస్తే ఈ సమస్యలను సులభంగా పరిష్కరించుకొనవచ్చునని ఆయన సూచించారు.

సంస్థలోను, వెలుపలగల విచ్ఛిన్నకర శక్తులనుగురించి ఆయన హెచ్చరించి. సాధారణంగా ప్రతిపక్షాలు తుర్పులంగా ఉన్నప్పుడే అధికార పక్షంలో విచ్ఛిన్నకర ధోరణులు, శక్తులు ప్రవేశిస్తాయని. ప్రతిపక్షాలు బలంగా వుంటే అధికారపక్షం మరింత సంఘటితంగా ఉంటుందని ఆయన అన్నారు.

ఎన్నికల విధి నేకరణ

పి. సి. సి. పత్యులు ఇప్పటినుంచే ఎన్నికల విధి నేకరణకు పూనుకొనాలని. తుర్కపీ ఇప్పటినుంచే ప్రారంభమైతే ఎక్కువమంది నుంచి చిన్నచిన్న మొత్తాలను సేకరించడానికి, జనసామాన్యంతో సంబంధాలు పెట్టుకొనడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ఎన్నికలకు కొద్దినెలల ముందుగా తుర్కపీ ప్రారంభిస్తే కొద్దిమంది వ్యక్తులపైనే ఆధారపడవలసి వస్తుందని ఇది చెడ్డధోరణి అని ఆయన వివరించారు;

ఆహార సమస్య

దేశం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకించి ఆహార సమస్యను ఆయన ప్రస్తావించి మిగులు రాష్ట్రమైనమరాష్ట్రమే కొన్ని ప్రాంతాలలో ఈ సమస్యను ఎదుర్కొంటున్నదంటే ఇతర రాష్ట్రాలలో పరిస్థితి మనం ఊహించవచ్చని, అన్నారు. మన రాష్ట్రంలో కూడా ధరలు పెరుగుతున్నట్లు ఎక్కువ ధరకు కూడా కొన్నిచోట్ల మంచి పరకు లభించనట్లు వినవస్తున్నదని, అయన పేర్కొని వ్యవసాయం తప్ప 17 సంవత్సరాలైన ఈ సమస్య పరిష్కారం కాకపోవడం విచారకరమని ఇటువంటి తక్షణ సమస్యల పరిష్కారానికై మనం ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించవలసి ఉంటుందని అన్నారు.

కచ్ సమస్య

కచ్ సమస్య, ఈ సమస్యపట్ల ప్రధాని అనుసరించిన సామరస్యపేక్షమైన వైఖరిని శ్రీ సంజీవరెడ్డి పేర్కొని ఈ కచ్ సమస్య 1960 నుంచి ఉన్నదేనని, ఇటువంటి సమస్యలను గురించి ప్రజలకు వివరించడానికి కాంగ్రెసు కార్యకర్తలు పూనుకొనాలని అన్నారు. దేశంలో మంచి అభివృద్ధి జరుగుతున్నా, జనాభా పెరుగుదలవల్ల దీనిప్రభావం కన్పించకుండా పోతున్నదని అయన అన్నారు.

ఉక్కుఫ్యాక్టరీ సమస్య

అయిదవ ఉక్కుఫ్యాక్టరీ సమస్య అయన ప్రస్తావించి దీనిని పంపించినట్లయితే కార్మికులకు ఈపాటికి కేంద్ర మంత్రి వర్గ పరిశీలనకై పోనోరోను ఉయారు చేసి ఉంటారని. ఈ నెలాఖరులో మంత్రివర్గ నిర్ణయం రానలదని, నిరాశపడ్డం విషయంలో తాను ఏ విషయం చెప్పనైనా సమంజసంగా ఉండదని లాపిస్తున్నానని అన్నారు.

చతుర్థ ప్రణాళికలో చేర్చబడే ఉక్కుఫ్యాక్టరీల సంఖ్య, పరిమాణాలు అనగా ప్రణాళిక పరిమితిలో అదారపడి ఉంటాయని అయన వివరించారు. సేలం ఫ్యాక్టరీ విషయంపై మద్రాసు ప్రభుత్వం ఒక విజ్ఞప్తిని పంపిందని, ఆర్థిక మంత్రి దాని అమోదించారని, ప్రధాని అదేలాగన్నింటిని ప్రణాళికలో పొందుపరచగలమని శ్రీ మెహతా అన్నారు.

ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ఫలితంగా అదనంగా లభించే వనరులను రాష్ట్రాలు అర్థికాభివృద్ధికి వినియోగించవలసిన అవసరాన్ని ప్రధాని నేటి సమావేశంలో వ్యక్తం చేశారు.

వ్యవసాయానికి అన్నింటిని మించిన ప్రాధాన్యత నివ్వాలని ప్రధాని నేటి సమావేశంలో సూచించారని, అవసరమైతే ఆహారం విషయంలో స్వయంసమృద్ధి సాధనకు అవసరమైన చర్యలను తీసుకోవడానికై వేరే వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించారని శ్రీ మెహతా అన్నారు.

ఎప్పటికప్పుడు ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటూ 2,500 కోట్ల పరిమితికి మించి ఖర్చుచేయడానికి అవకాశాలను పరిశీలించాలని. లోటు బడ్జెట్ విధానాన్ని అమలుపరిచాలని ప్రధాని సూచించినట్లు శ్రీ మెహతా వివరించారు.

పరిపాలనా వ్యయాన్ని తగ్గించి సామర్థ్యాన్ని పెంపొందించడం అత్యవసరమని ప్రధాని సూచించగా, ఆర్థిక మంత్రి దాని అమోదించారని, ప్రధాని అదేలాగన్నింటిని ప్రణాళికలో పొందుపరచగలమని శ్రీ మెహతా అన్నారు.

ప్లానింగ్ కమిషన్ సిఫార్సుల ఫలితంగా అదనంగా లభించే వనరులను రాష్ట్రాలు అర్థికాభివృద్ధికి వినియోగించవలసిన అవసరాన్ని ప్రధాని నేటి సమావేశంలో వ్యక్తం చేశారు.

చతుర్థ ప్రణాళికకు 21,500 కోట్ల వ్యయం

—ప్లానింగ్ కమిషన్‌వారి నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11—

ప్లానింగ్ కమిషన్ నేడు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షతను సమావేశమై చతుర్థ ప్రణాళిక పరిమాణం సుమారుగా 21,500 కోట్లు ఉండాలని నిర్ణయించింది.

శ్రీ శాస్త్రి విలేకరులతో మాట్లాడుతూ చతుర్థ ప్రణాళిక పరిమితి ఈమేరకు ఉండాలని నిర్ణయానికి కమిషన్ వచ్చింది. సెప్టెంబర్ 5, 6 తేదీలలో జరిగే జాతీయాభివృద్ధిమండలి సమావేశంలో ఈ పరిమాణంపై తుదినిర్ణయం జరుగుతుందని అన్నారు.

ప్రణాళిక పరిమితి 2,500 కోట్లు. 22,500 కోట్ల మధ్య ఉండాలని ఈ మండలి లోగడనే నిర్ణయించిన పరిమితిగా. కమిషన్ నిర్ణయాన్ని యథాతథంగా అమోదించడం జరుగుతుంది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ మెహతా విలేకరులతో మాట్లాడుతూ నేటి సమావేశంలో పత్యులు, మంత్రులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను విన్నమీదట ఈ పరిమాణం 21,500 కోట్లు ఉండాలని ప్రధాని పట్టుబట్టారని అన్నారు.

22,500 కోట్ల ఖర్చు దృష్టితో లోగడ విడేదికలో సూచించిన పథకాలలో నేటి నిర్ణయం దృష్ట్యా తగువర్దుబాట్లుచేయడం జరుగుతుందని అయన అన్నారు.

ఆహార ధాన్యాలకై విదేశాలపై ఆధారపడే స్థితిని తొలగించడానికై ఈ ప్రణాళికలో వ్యవసాయానికి అన్నింటిని మించిన ప్రాధాన్యత నివ్వాలని ప్రధాని నేటి సమావేశంలో సూచించారని, అవసరమైతే ఆహారం విషయంలో స్వయంసమృద్ధి సాధనకు అవసరమైన చర్యలను తీసుకోవడానికై వేరే వ్యవస్థను ఏర్పాటుచేయాలని సూచించారని శ్రీ మెహతా అన్నారు.

ఎప్పటికప్పుడు ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటూ 2,500 కోట్ల పరిమితికి మించి ఖర్చుచేయడానికి అవకాశాలను పరిశీలించాలని. లోటు బడ్జెట్ విధానాన్ని అమలుపరిచాలని ప్రధాని సూచించినట్లు శ్రీ మెహతా వివరించారు.

పరిపాలనా వ్యయాన్ని తగ్గించి సామర్థ్యాన్ని పెంపొందించడం అత్యవసరమని ప్రధాని సూచించగా, ఆర్థిక మంత్రి దాని అమోదించారని, ప్రధాని అదేలాగన్నింటిని ప్రణాళికలో పొందుపరచగలమని శ్రీ మెహతా అన్నారు.

ప్లానింగ్ కమిషన్ సిఫార్సుల ఫలితంగా అదనంగా లభించే వనరులను రాష్ట్రాలు అర్థికాభివృద్ధికి వినియోగించవలసిన అవసరాన్ని ప్రధాని నేటి సమావేశంలో వ్యక్తం చేశారు.

"లొంగిపోకపోతే సర్వనాశనం"

పాక్ దుండగులను కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ హెచ్చరిక

శ్రీనగర్, ఆగస్టు11— శ్రీనగర్‌లోకి ప్రవేశించిన పాక్ దుండగులు పౌర జనాలు లొంగిపోకపోతే వారిని పూర్తిగా నిర్మూలించడం తప్పదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ నేడిక్కడ హెచ్చరించారు.

ఇక్కడ జరిగిన కాంగ్రెసు అధ్యక్షుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కాశ్మీర్‌లో పండోలాన్ని రేకెత్తించాలన్న ఈ దుష్ట శక్తుల ఆశయం పూర్తిగా విఫలమైనదని, పాకిస్తాన్‌లోని తమ స్థావరాలకు తిరిగిపోవడానికి వీరు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

పాకిస్తాన్ కాశ్మీర్‌లో జరుపుతున్న దురాగతాలను కప్పి పుచ్చి తాపీతుకుపట్టిన పనిలేనట్టుగా కొన్ని ఉన్నాయని. కాశ్మీర్‌లో శాంతి భద్రతలను కాపాడడానికి పాకిస్తాన్ ఇకనైనా చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు.

యుద్ధ విరమణరేఖను దాటివచ్చిన పాకిస్తాన్ దురాక్రమణదారులతో జరగవలసిన పోరాటంలోనూ కాశ్మీర్ ప్రజలు కూడా ఈ విధమైన ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించి కాశ్మీరు విముక్తం చేయడాన్ని అడ్డగించడానికి వీలేలేదని కూడా అయన స్పష్టంచేశారు.

ప్రస్తుతం పాకిస్తాన్ మాటాడుతూ వస్తుతో కాశ్మీరులో సూక్ష్మమైనదే పునఃస్థాపనకు లభతవాడు ఈ చర్యలను పూర్తిగా ఎదుర్కొనగలదని అయన స్పష్టంచేశారు.

1947లోదాడులు జరిపినట్లే తిరిగి దాడులకు పూనుకొని అప్పటి పరిస్థితినే తిరిగి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నప్పటికి, భారతజాతి శాంతినే కాంక్షిస్తున్నా యుద్ధాన్ని మళ్ళ నెత్తిన ఉద్దరం జరిగితే 45 కోట్లమంది భారతీయులు ఏకత్వ స్థితిగా ఎదుర్కొనవలసి వస్తుందని శ్రీ సాదిక్ స్పష్టంచేశారు.

ప్రాచీన భారత విజ్ఞాన స్వరూపం

సామర్లకోట సభలో శ్రీ జటావల్లభుల వివరణ

పామర్లకోట, ఆగస్టు 12—పాఠశాల విద్యార్థుల మండలి అధ్యక్షులైన మొక్కపాటి సాయంత్రం "ఆర్యవిద్యా భవనం" శ్రీ జటావల్లభుల పురుషోత్తం భారతీయ సంస్కృతి గురించి ఉపన్యసిస్తూ భారతదేశం అన్ని దేశాలకు గురువుకావలసి భారతీయుల విజ్ఞానమే మొదట వెలియాలు అక్కడినుంచి అరబీకు అక్కడి నుంచి బ్రిటన్లాండ్రియాకు, అక్కడినుంచి గ్రీకుకు, అక్కడి నుంచి యూరపుకు చేరినదని వివరించారు.

పంక్తి కార్యదర్శి శ్రీ మైలవరపురంగారావు అతిథులందరికి స్వాగతం పలికారు.

పార్టీ ఎన్నికల కార్యక్రమం

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సిద్ధారెడ్డి పంస్థ ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించారు. నేటి ఉదయం సమావేశమైన పి. సి. సి కార్యవర్గం 30 లక్షల రూపాయల ఎన్నికల నిధి సేకరించాలని నిర్ణయించిందని అయన వెల్లడించారు.

పరుగు ప్రణాళిక పరిమాణాన్ని తగ్గించరాదని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న తీర్మానాన్ని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ జార్జ్ పి. చెన్నారెడ్డి ప్రతిపాదించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన తర్వాత శ్రీ చెన్నారెడ్డి మాట్లాడుతూ, ప్రణాళికలపట్ల ప్రజలనిర్ణయం పెరుగుతున్నదని కాని తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సొమ్ము సంతృప్తికరంగాలేదని చెప్పారు.

"చతుర్థ ప్రణాళికలో ఆంధ్రకు 1600 కోట్లు కేటాయించాలి"

ఆంధ్రప్రదేశ్‌లో తలసరి పగటు ఆదాయం అఖిల భారత స్థాయిలోవున్న పగటు ఆదాయానికి చేరుకొనడానికి నిలాగా. చతుర్థ ప్రణాళికలో వివిధ రంగాలకు మొత్తం 1600 కోట్ల రూపాయలను కేటాయించడం అవసరమని మంత్రి పేర్కొన్నారు. నీళ్ళకన్నుంటే ఉక్కుఫ్యాక్టరీ అవుక నెలకొల్పుటగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి కృషిని ప్రత్యేకించి అభినందించారు.

ఈ తీర్మానాన్ని శ్రీ వి. సి. రాజా బలపరుస్తూ, ప్రైవేట్ రంగంలోని పరిశ్రమదారులు కొత్త పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పేటట్టు కేంద్ర ప్రభుత్వం తగు ప్రోత్సాహ మివ్వాలని కోరారు.

శ్రీ జలగం వెంగళరావు మాట్లాడుతూ ప్రణాళికలను రూపొందించడంలో అసమానతలు జరుగుతున్నందుకు విచారించారు. రాష్ట్రంలో మద్య నిషేధాన్ని రద్దుచేయాలని, మద్య నిషేధం వివరమైనదని అంగీకరించడమే గొరవప్రదమని అయన అన్నారు.

అరణ సౌర్యంతాని సూత్రాలను పట్టుకు వ్రేలాడడం దేనికని శ్రీ వెంగళరావు ప్రశ్నించారు.

ప్రజల జీవనమే ప్రభుత్వం పట్టించుకొనవలేనని కూడా అయన విమర్శించారు.

శ్రీ ఎన్. వి. చంగల్వరాయనాయుడు మాట్లాడుతూ ఇలా అన్నారు: "వ్యవసాయమత్తమైనా, కాకపోయినా ఆంధ్ర ప్రదేశ్ లో పన్నులను అధికంగానే వసూలు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి ఈ తరాదరలేవీ లేనందున అయనకు మా కష్టాలు తెలియవు. ముఖ్యమంత్రి పైకి కావచ్చు. ఆర్థిక మంత్రి పైకి కావచ్చు, అయన ద్రవిడోలో పెట్టారు, కాని వారంతా ప్లాట్‌ఫారమ్ పైకి తుడుచు."

"రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పన

మంగళగిరిలో, పచ్చళ్లతాడిపర్రులో 5 గురు మిల్లర్ల అరెస్టు

నర్సరావుపేటలో ఒక వర్తకునికి శిక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఆగస్టు 12 — మంగళగిరిలో మగుగురు మిల్లర్లను, పశ్చిమగోదావరిలో అర్థరిని విక్రయాలను ప్రకటించి వంటకు అరెస్టు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి తెలిపారు. అరెస్టుచేసిన వారిపై కేసులు కోర్టులో వున్నవి.

అధికధరకు నియ్యం విక్రయిస్తున్నారనే ఆరోపణపై ప్రత్యేక బోర్డు పిల్చింది (విజయవాడ) గుంటూరు, బాపట్ల, నరసరావుపేట కలూకాలలో 16 మందిని అరెస్టు చేసినదని, దర్యాప్తు జరుపుతున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

నియ్యం అధిక ధరకు విక్రయిస్తున్నందుకు గుంటూరులో కొమ్మిని మంది వర్తకులపై కేసులు పెట్టి, నరసరావుపేటలో ఒక వర్తకునికి 600 రూపాయల జరిమానా, నిల్వలు ప్రకటించనందుకు వంటత్సరం శిక్ష విధించినట్లు తెలిపారు. చౌకధరకు నియ్యం అమ్మడంలేదనుకు జిల్లాలో వివిధ ప్రాంతాలలో కేసులు పెట్టారు.

నియ్యం బ్లాక్ మార్కెటును కట్టడించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టుతున్నదని, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

బందరులో చైనా దొంగ వస్తువుల అమ్మకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మచిలీపట్నం, ఆగస్టు 12 — "హీరో," "యూత్," "టూర్‌ఫ్రైల్స్" అనే పేర్లగల పెంపెన్ కలాలు దొంగ రవాణాచేసి స్థానిక మార్కెట్లలో 10.50, రు. 28.00 అమ్ముతున్నారు. దాన కలాలు 3.50 అమ్ముతున్నారు. ఇవేవీ కస్టమ్స్‌విస్తచైనా బంగారం తదితర వస్తువులు దొంగతనంగా ఏలేరు ద్వారా ఎగుమతుతున్నవి వి.ఎ.పట్నం రత్నపు తాతపేశంలో పార్టీ పంచ్‌కు విలియోగిస్తున్నదని వర్తకంలో వర్తిస్తున్న వార్తలు దృష్టి పడుతున్నాయి.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

బి. ఏ., బి. ఇడి., జ

వివరములకు:

శ్రీ కామ వెంగళరెడ్డి, కరస్పాండెంటు, యస్. పి. బేసిక్ ట్రైనింగ్ స్కూలు, పుట్టపర్తి, అనంతపురం జిల్లా.

పెందరు

ముదుమూడు పంచాయతీ

(1) మహాత్మాగాంధీ రోడ్డు పైన్లు రబ్బిష్ వేయుట. ఎస్టిమేటు 1,000 రిపాజిట్ రు. 50

ది 18.8.65 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. అదే రోజున పెందరుగార్ల సమక్షమున ప్రెసిడెంటుగారిచే తెరవబడును.

ప్రెసిడెంట్.

పెందరు నోటీసు

మార్కాపురం పురపాలక సంఘానికి 1965-66 సంవత్సరానికి కావలసిన స్ట్రీట్ లైటింగ్ పై డిగ్ పనులకు సీల్డు పెందర్లు 24.8.'65 సాయంత్రం 3 గంటలవరకు తీసుకోబడతాయి. అదేరోజు సాయంత్రం 3.30 గంటలకు పెందరుపెట్టిన వారందరి సమక్షంలో వాటిని తెరవడం జరుగుతుంది.

స్ట్రీట్ లైటింగ్ పెందరు షరతులు, తదితర వివరములు ఆఫీసు పని వేళలలో మా 1 రూపాయి చెల్లించి మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం) పి. బాలకృష్ణారావు,
మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్,
మార్కాపూరు.
10—8—65

సమన్లు

కొత్తగూడెం జిల్లా మున్సిఫ్ కోర్టులో: (ఖమ్మం జిల్లా)

ఓ. యస్, నెం. 13 ఆఫ్ 1964

వాది: ది సింగరేణి కాలరీస్ కోలియరీస్, కొత్తగూడెం

ప్రతివాది: మహమ్మద్ జాఫర్

మహమ్మద్ జాఫర్ తండ్రి; పర్ ఆఫ్ లాల్ అహమ్మద్, వ్యాపారం, కొత్తగూడెం కాపురస్తుడు.

పై నుదహరించిన దావా పరిష్కారం 19.8.65కు వాయిదావేయబడి, 19.8.65 తేదీ ఉదయం 11 గంటలకు రామవరంలోని కొత్తగూడెం జిల్లా మున్సిఫ్ కోర్టుకు మీరు గాని, మీ ప్లీడరుగాని హాజరుకాని ఎడల మీ వరోక్షములో కేసు జరుగునని తెలియపరచుచున్నాము.

(సం) టి. వెంకటప్పయ్య,
ఎ. ఎస్. యస్. డి.
వాది తరఫున అడ్వకేటు.

రక్షణ దళాలకు అభ్యర్థుల ఎన్నిక

రిక్రూటింగ్ ఆఫీసర్ పర్యటన

మచిలీపట్నం, ఆగస్టు 12— రక్షణ దళాలకు అభ్యర్థులను చేర్చుటకై నిమిత్తం గుంటూరు బ్రాంచి రిక్రూటింగ్ ఆఫీసు లెఫ్టినెంట్ కర్నల్ మోహిందర్ సింగ్ కార్యక్రమం ప్రకారం పర్యటన జరపుతాడు

1) గుడివాడ (ట్రావెర్స్ బంగళా) 13.8.1965

2) మచిలీపట్నం (ట్రావెర్స్ బంగళా) 14.8.1965.

స్కూల్ ఫైనల్ ప్యాసయిన విద్యార్థులకు క్లర్కులు, రేడియో మెకానిక్స్, టెలి కమ్యూనికేషన్స్ మెకానిక్, వైర్‌లెస్ ఆపరేటర్ ఉద్యోగాలున్నాయి. పై ఉద్యోగాలకు వయస్సు క్రమంగా 17.27, 17.24, 17.21 ఉంటాయి.

స్కూల్ ఫైనల్ తప్పినవారికి గూడ్స్ ఎంప్లాయీస్, వెల్డర్స్ ఉద్యోగాలు భర్తీఅన్నాయి పైలెట్ అభ్యర్థులకు ట్రెయినింగ్ వయస్సుగా స్కూల్ ఫైనల్ ప్యాసయినవారికి నెలకు రూ 87/-, తప్పినవారికి రూ 77/- వేతనం లభించును. దీనికితోడు ఉచిత భోజనం, గృహవసతి, దుస్తులు ఇవ్వబడును.

వివాహ మహోత్సవాలు

విజయనగరం, ఆగస్టు 12— శ్రీ తిరువత్తి సింగ్ కుమారుడు చిరంజీవి శివాజీ సింగ్‌కు, శ్రీ రాజా రాణా విజయసింగ్ బహదూర్ శ్రీమతి కమారై సౌభాగ్యవతి విజయలక్ష్మికి ఎదిమిదవ శేదీన కొండిరి గూడెంలో వైభవోపేతంగా వివాహం జరిగింది.

• • •

శ్రీ గ్రంధి రామచంద్రరావు సోదరుడు చిరంజీవి కృష్ణమూర్తికి బొంబాయి వాస్తవ్యులు శ్రీ కోలగట్ల దుర్గారావు కుమారై సౌభాగ్యవతి మరకలతకు ఎనిమిదవ శేదీన కోలగట్ల వారి వీధిలో వివాహ మహోత్సవం జరిగినది.

• • •

విశాఖపట్నం, ఆగస్టు 12- ఆంధ్ర యూనివర్సిటీ సైన్సు కాలేజ్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ మహామహోపాధ్యాయ కుమారి డాక్టర్ శాండిల్య హైదరాబాద్ న్యాయవాది శ్రీ జి. రామ వరమేశ్వరరావు కుమారుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం ఇక్కడ అయిదవ శేదీన వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది.

• • •

తెనాలి, ఆగస్టు 12— గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాణాత్తుని లక్ష్మణయ్య జ్యేష్ఠ పుత్రుడు చిరంజీవి రామలింగేశ్వరరావుకు, తెనాలి వాస్తవ్యులు కాకాని వెంకటేశ్వర్లు ద్వితీయ పుత్రిక సౌభాగ్యవతి లక్ష్మి రతికి స్థానిక కంకణాల మంత్రంలో ఆరవ శేదీన వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగినది.



నౌకలకు భారీఎత్తున కాకిరాయిని ఎక్కించే ఆధునిక యంత్రం విశాఖపట్నం నౌకాశ్రయంలో ఏర్పాటుచేయబడింది. ఈ యంత్రాన్ని అమర్చిన అమెరికన్ ఇంజనీర్లు శ్రీ టాల్మేడ్జ్, శ్రీ రకర్ పర్యవేక్షించుకుంటున్న దృశ్యం

మహేశ్వరంలో ఇప్పటికి 60 మంది కమ్యూనిస్టుల అరెస్టు

అయిదవ తేదీ దాడి సంఘటనపై దర్యాప్తు కొనసాగింపు

నర్సంపేట, ఆగస్టు 12—వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా మహేశ్వరం గ్రామంలో అయిదవ తేదీ సాయంత్రం జరిగిన దాడి సంఘటనలో ఇప్పటికి 60 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారు.

ఆ రోజున దాడిజరిగిన కొన్ని గంటలలోపే పోలీస్ మూడవరింపెండెంట్ మహేశ్వరం వెళ్ళి పరిస్థితిని అదుపులో పెట్టారు. ఆ దాడిలో మైలె వరసింహారెడ్డి, వరిగె కొమరయ్య ఇండ్లు, కళ్ళకోవి మొత్తం సామానులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఆ తుపాకులు దుపడల్ల మహారు వది వేల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

ఆ మరుసటి రోజు జిల్లా కలెక్టర్, జిల్లావరిపరిక్షణ అధికారి శ్రీ పి. ధర్మారెడ్డి స్వయంగా దర్యాప్తు జరిపారు. పోలీసు సూపరింటెండెంట్ ఇంకా దర్యాప్తు చేస్తున్నారు.

పల్లెలు :: బస్తీలు

జగ్గయ్యపేట: వందయతీ ఎన్నికలలో, శ్రీమతి చిల్లకంటి రాజేశ్వరీదేవి (కాంగ్రెస్)కు పోటీచేసి ఓడిపోయిన శ్రీమతి పిల్లలమర్రి అన్నపూర్ణమ్మ (కమ్యూనిస్టు) విజయవాడలోని డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టులో కోగడ వేసిన ఎలక్షన్ పిటిషన్‌ను ఆరవ శేదీన కొట్టివేశారు.

ఒంగోలు: ఒంగోలు తాలూకా ఎన్. జి. ఓ. సంఘ సర్వసభ్య సమావేశం ఎదిమిదవశేదీ సాయంత్రం అయిదు గంటలకు శ్రీ వి. కాశీరామయ్య (అధ్యక్షతన కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో జరిగినది. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. దక్షిణామూర్తి హైదరాబాద్‌లో జరిగిన ప్రదర్శనం గురించి వివరించారు.

రేపల్లె: పట్టణంలో ఇప్పుడున్న 14 వార్డులను 16 వార్డులుగా పెంచుటకు ప్రతిపాదిస్తుంది.

చోడవరం: ప్రేమసమాజ సంక్షేమ కమిటీ ఎన్నికలు మొన్న జరిగాయి. అధ్యక్షులు: శ్రీ పట్టాభివర్సింహారావు, ఉపాధ్యక్షులు: శ్రీ కడిమింది సూర్యనారాయణరాజు. గౌరవ కార్యదర్శి: శ్రీ రామేశ్వరరావు వెంకయ్య, కోశాధ్యక్షులు: శ్రీ పట్టాభివర్సింహమూర్తి, శ్రీ నాగుకర్ల జగ్గన్నాయకమూర్తి, శ్రీ తోట లక్ష్మణరావు.

పెద్దాపురం: కంబరం సమితి ప్రాంతంలో 11 వ శేదీ వరకు 785 మంది శ్రీ పూలుకు వృద్ధాప్య పెన్షన్ పథకం కింద మొత్తం రు. 1,40 879-83 ఇ మంజూరు చేశారు.

గొల్లలమామిడాడ: సామర్లకోట సమితి ప్రెసిడెంట్ శ్రీ వి. సోమరాజు పాణిగ్రహణంతో ఇక్కడ మొట్టమొదటగా కాంగ్రెసు ఉత్సవం జరిగినది. శ్రీ తాడి రామారెడ్డి అధ్యక్షతవహించారు. శ్రీ కె. వి. రామారెడ్డి సభను నిర్వహించారు. శ్రీ అమ్మిరెడ్డి సహకారంతో శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి చర్చ నిర్వహించారు. విశేషంగా శ్రీ కె. రామిరెడ్డి ఉపన్యసించారు.

నరసాపురం: పుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పుండరీకాక్షుడు తాడేపల్లిగూడెం పుడ్ కార్పొరేషన్ ఆఫీసుకు బదిలీ అయిన సందర్భంలో పిడుగాలు ఇక్కడ జరిగిన వీడ్కోలు సభలో పాల్గొనడం స్థానిక రైస్ మిల్లర్స్ మర్చంట్స్ అసోసియేషన్ వారు మొన్న ఏర్పాటు చేశారు. సభకు రైస్‌మిల్లర్స్ సంఘం ప్రెసిడెంట్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. సంఘం కార్యదర్శి శ్రీ బి. శేషి రామకృష్ణమూర్తి, గ్రేడ్ పరీక్షింగ్ ఆఫీసర్ శ్రీ గూడా వరసింహం ప్రసంగించారు. శ్రీ రామకృష్ణమూర్తి కందన సమర్పణతో సభ ముగిసినది.

ఆకాశవాణి

శనివారం, ఆగస్టు 14

[శక 1887 శ్రావణ 23]

విజయవాడ

367.1 మీ [840 కిలో సై]

ఉ 6.30 కళోదయం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత కథన, 7.30 వాద్యబృందం, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ప్రాంతీయ, 8.30 పల్లా కృష్ణమూర్తి శాస్త్రి, 12.30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే) 1.00 రేడియో కళాశాల, 1.30 వార్తలు-వ్యాఖ్యలు, 1.50 తెలుగులో వార్తలు, 2.00 బొమ్మరిల్లు, సా 6.00 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుంచి రిలే), 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 నాట్యవ ప్రణాళికలో ప్రాధాన్యతలు-బహుళ పరిశ్రమ పురోగతి, 7.40 పల్లెపాట, 7.45 పొట్టి సీతమ్మ-నాటిక, 8.04 కల్పలత - శ్రోతల కోరిన పాటలు, 8.45 లలిత సంగీతం, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 విరామ సంగీతం, 9.30 శ్రీ అరవిందోదయకం, 10.00 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచి రిలే), 11.00 ఆంగ్లంలో వార్తలు, 11.05 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.8 మీ [740 కిలో సై]

ఉ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంకీర్తనం, 7.30 ఎ. వ్యాఖ్యాని, 7.45 సుగంధసంగీత, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 విజయవాడ వలె, 8.30 విజయవాడ వలె సా 11.45 మాధ్యమిక పాఠశాలలకు, 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రేడియో కళాశాల (విజయవాడ నుంచిరిలే), 1.30 స్వరవల్లరి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 సుగంధసంగీత, 3.30 బాలానందం, సా 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.30 హైదరాబాద్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ ఎ వలె, 7.30 చిత్రసీమ, 7.45 నాటిక (విజయవాడ నుంచి రిలే) 8.10 సుగంధసంగీత, 8.45 ఈ మావపు పాట, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.30 శ్రీ అరవిందోదయకం (విజయవాడనుంచి రిలే) 10.00 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచిరిలే). 11.05 వాతావరణ సూచన జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ [3355కిలో సై]

ఉ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, మ 11.45 వాద్యసంగీతం, 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.31 వాద్యసంగీతం, 2.10 లలితసంగీతం, 2.30 పద్మా గోపాలకృష్ణన్, 3.30 హైదరాబాద్ ఎ వలె, సా 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 హైదరాబాద్ ఎ వలె 8.00 ఎ. మృణాళిని, 8.45 హైదరాబాద్ ఎ వలె, 9.15 జానపద గేయాలు, 9.30 హైదరాబాద్ ఎ వలె, 11.05 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ [720 కిలో సై]

ఉ 6.45 మంగళగానం, 7.30 పి. ఆర్. రంగనాథన్: వేణువు, 8.00 మధుర గీతం, మ 1.00 కదంబం, 1.30 గానమంజరి, 1.50 గీతమంజరి, 2.10 వాద్యగోష్ఠి, 2.35 ఎన్. కాశీగోపాలన్, సా 5.30 గుమ్మడిపూడి రాజు రాజగోపాల్, 7.30 పి. ఎస్. వేదాదలం, 8.55 విరామ సంగీతం, 9.00 చిత్రగానం, 9.30 శ్రీ అరవిందోదయకం, 10.00 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుంచి రిలే), 11.00 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

2,113 మీ [1420 కిలో సై]

ఉ 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సుప్రభాతం, 7.30 మద్రాస్ ఎ వలె 8.00 ఆంగ్లంలో వార్తలు, మ 1.00 మద్రాస్ ఎ వలె, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు, సా 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.20 స్థానిక ప్రకటనలు, (ఆంగ్లం), 6.35 పి. ఆర్. రంగనాథన్: వేణువు, 7.00 తెలుగులో వార్తలు 7.15 వంగీతమాల, 8.30 గురువాయూర్ జాయం బాలగోపాల్, 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.10 శ్రీ అరవిందోదయకం, 11.05 జన గణ మన; ప్రసార సమాప్తి.

ఖమ్మంలో హిందీ మహావిద్యాలయం వార్షికోత్సవం నిర్వహణ

ఖమ్మం, ఆగస్టు 12— ఇటీవలనే శేదీ సాయంత్రం స్థానిక ఆంధ్ర బాలికోన్నత పాఠశాలలో హిందీ మహావిద్యాలయ వార్షికోత్సవం శ్రీ వై. ఏ. ఎల్. నరసింహారావు అధ్యక్షతన జరిగింది. పంపిన ప్రిన్సిపాల్ శ్రీ పండూరి గోవిందాచార్యులు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ ఎం. వి. వి. బి ఆర్ శర్మ, దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ సారంగపాణికి హిందీ పద్యాలు సమర్పించారు.

కార్యవర్గం వత్యులు శ్రీ హీరాలాల్ మోరియా, జిల్లా కేంద్ర పరిషత్ అధ్యక్షులు అనంతరం విద్యార్థులకు యోగ్యతా పత్రాలు పంచారు, శ్రీ రాజగోపాలం ధన్యవాదాలు తెలిపారు.

ఎస్. ఇ. ఓ.ల ఉద్యోగపు హోదా

పెంచవలెనని మంత్రికి రాయబారవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 12— రాష్ట్ర బోర్డు విద్యుత్కేంద్ర అధ్యక్షులు సంస్థరపుడు రాష్ట్ర ఉపాధ్యాయ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. రామన్న నాయకత్వ శేదీన ఇక్కడి కంటాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. సీతారామయ్యకు 13 పేజీలగల ఒక విజ్ఞప్తి సమర్పించారు. రాష్ట్రమంతటి నుండి శ్రీ వి. పి. రామబాబారి రాయబారవర్గానికి నాయకత్వం వహించారు. రాష్ట్ర ఎస్. ఇ. ఓ. సంస్థ అధ్యక్షులు శ్రీ గుంటూరు రామకృష్ణయ్య కార్యదర్శి శ్రీ ఎల్. వేణుగోపాలరావు మంత్రితో తమ సమస్యలు వివరించారు.

సంస్థ అధ్యక్షులు రామ అధ్యక్షతన సాంఘిక విద్యకు ప్రత్యేక వర్గపు ఉద్యోగులను నియమించ వలెనని, ఎస్. ఇ. ఓ. "జాబ్ చార్టు"లో మార్పులు చేసి సాంఘిక విద్య కార్యక్రమం యుక్తమైన ఉద్యమ కార్యక్రమానికి కేంద్రీకృతం అయ్యేటట్లు రూపొందించ వలెనని అభివృద్ధి కార్యక్రమాలలో సహకార సమన్వయం సాధించడానికి ఎస్. ఇ. ఓ. ఉద్యోగపు హోదా పెంచి, అసిస్టెంట్ బి. డి. ఓ. గా దాని మార్చి రూ 250 - 10 - 280 - 15 - 400 స్కేలులో జీతం ఇవ్వవలెనని, ఎస్. ఇ. ఓ. లకు 55% డి. డి. ఓ. ఉద్యోగాలు ప్రత్యేకించ వలెనని డి. డి. ఓ. ప్రమోషన్లకు ఎస్. ఇ. ఓ. లకు వీలవు వర్తించు విధి మంచి పంపకపరులకు తగ్గించవలెనని, "వర్కింగ్ రూల్స్" సీనియర్ ఉత్తమ ఎస్. ఇ. ఓ. లను ఉన్నత విద్యకు పంపవలెనని వారు తమ పత్రంలో విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య రాయబార వర్గానికి సమాధానమిస్తూ, ఎస్. ఇ. ఓ. ఉద్యోగ ప్రాధాన్యం తాము గుర్తించామని, విజ్ఞప్తి పత్రంలోని అంశాలన్నిటిని శ్రద్ధగా పరిశీలించగలమని అన్నారు.

కిన్నెరపు దొంగలకు జైలు శిక్షలు విధింపు

పెద్దాపురం, ఆగస్టు 12— ఇక్కడి పాత్ర పొమానలకు దొంగిలించిన విలువకి బి ఏ పి. 370 సెక్షన్ కింద. పద్దా సాయయ్య, వల్లపిల్లి నారాయణ అనే నేరస్థులకు స్థానిక ప్రథమ శ్రేణి మెజిస్ట్రేట్ కోర్టు ప్రెసిడెంట్ డాక్టర్ పి ఎస్. రామారావు మొత్తం మూడు నెలల జైలు శిక్ష విధించారు. అదే నేరం కింద అద్దాల అప్పారావు, దొంగి పత్రాయ్య, కొటా వెంకట్రావు, మేడిదమూర్తి రావు అనే నేరస్థులకు ఒక నెల నుంచి మూడు నెలలవరకు అయిన జైలు శిక్ష విధించారు. జూనం ఆదివ వేలానికి మరి కొమ్మిది మందికి డాక్టర్ రామారావు అయిదు నుంచి పది రూపాయలవరకు జరిమానా విధించారు.

పబ్లిక్ నోటీసు

1956 కంపెనీల చట్టం 25 వ సెక్షన్ ప్రకారం ఇందుమూలంగా తెలియపరచునదేమనగా "ది విజయవాడ, పశ్చిమగోదావరి ఇంప్రూవ్‌మెంట్ అసోసియేషన్" అను పేరుతో సంస్థల నిర్మాణమునకు లైసెన్సుతో ఇక్కడ కంపెనీ రిజిస్ట్రేషన్ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొన బడినది.

పై సంస్థలకు పరిమితమైన బాధ్యతతో "లిమిటెడ్" అనే మాటగాని, "ప్రయివేట్ లిమిటెడ్" అనే మాటగాని పేరుకు చేర్చకుండా కంపెనీ రిజిస్టర్ చేయబడినది.

కంపెనీ ముఖ్య లక్ష్యాలు దిగువ తెలుపబడినవి.

1. పరగడ పరిసరాలలో కార్మిక, గ్రామీణ పరిశ్రమల వస్త్రాల ప్రచారమునకు ప్రాధాన్యమిస్తూ అర్థిక జీవనాన్ని మెరుగు పరచడానికి సమాజ అభివృద్ధి కలుగజేసే ఉద్దేశ్యంతో కార్మిక, గ్రామీణ పరిశ్రమల కార్మికులకు అభివృద్ధి పరచి ప్రజల విశేషంగా అట్టి కార్యకలాపాలలో పాల్గొనేటట్లు కొనసాగడం ద్వారా పర్యావరణ సిద్ధాంతాన్ని ప్రచారం చేయుట.

2. ప్రతిపాదనగల కంపెనీ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీ కార్యాలయ తెలుపబడిన అడ్రసులో చూచుకొనవచ్చును.

3. ఇందుమూలంగా తెలియ చేయుటదేమనగా ఈ వ్యక్తి పరం, కంపెనీ రిజిస్ట్రారేషన్‌కు గాని ఈ దరఖాస్తు విషయంలో తీర్పుకంతరాయం ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి మన్పై రోజులలోగా కాలు ద్వారా హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ అడ్రసుకు తెలియ పరచవలయును.

బోళ్ళ వెంకట రత్నం,
ప్రెసిడెంటు,
విజయవాడ, పశ్చిమ గోదావరి జిల్లా.

JAYANTI నౌకావాహిని

నూనె రవాణా నౌకలు

	డిడ్వెయిట్ టన్నుల ప్రమాణం
యం.టి. ఆది జయంతి	33,015
యం.టి. విక్రమ్ జయంతి	54,816

సరుకుల రవాణా నౌకలు

యస్.యస్. నానక్ జయంతి	10,902
యస్.యస్. గోవింద్ జయంతి	10,690
యస్.యస్. ఆర్య జయంతి	10,521
యస్.యస్. శంకర జయంతి	10,503
యస్.యస్. బుద్ధ జయంతి	10,790
యస్.యస్. పార్వతి జయంతి	10,501
యస్.యస్. గార్గి జయంతి	10,521
యం.వి. రామ జయంతి	10,986
యం.వి. కృష్ణ జయంతి	11,050
యం.వి. గాంధి జయంతి	10,929
యం.వి. లక్ష్మి జయంతి	10,050
యం.వి. అశోక జయంతి	10,030

పెద్ద రవాణా నౌకలు

యం.వి. భరత జయంతి	33,254
యం.వి. గౌతమ జయంతి	33,287
యం.వి. అక్బర్ జయంతి	33,264
యం.వి. చంద్రగుప్త జయంతి	33,297
యం.వి. షాజహాన్ జయంతి	33,271
యం.వి. కనిష్క జయంతి	33,338
యం.వి. దేవరాయ జయంతి	33,284
యం.వి. సముద్రగుప్త జయంతి	33,257

నూనె/ముడి ఇనుము రవాణా నౌకలు

		డెలివరీ తీసుకొనే సమయం
హుల్ నెం. 171	21,000	జనవరి 1965
హుల్ నెం. 172	21,000	ఏప్రిల్ 1965
హుల్ నెం. 173	21,000	జూలై 1965

(సుమారుగా)

JAYANTI షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు & రిజిస్టర్డ్ ఆఫీసు: 66, జోర్‌బాగ్, న్యూ ఢిల్లీ-3.
ఇతరత్రా ఆఫీసులు: రహీమ్ మ్యాన్షన్, నెం. 1 & 2, తర్డ్‌ఫ్లోర్, బొంబాయి-1.
4/5, బ్యాంకిషల్‌స్ట్రీట్, కలకత్తా-1.
53, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1.

దేశం జీవనాడుల శక్తిపెంపుదల

విజయవాడ జిల్లాలో

సరఫరా పెంచాలని వ్యవసాయమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12— చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన 40 మంది రైతులు అసెంబ్లీలో శ్రీ ఎమ్. రామగోపాల్‌రెడ్డి, శ్రీ కె. వి. రెడ్డి నాయకత్వాన రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. నరసింహారెడ్డిలను కలుసుకొన్నారు.

విజయవాడ జిల్లాలో ఎరువుల కొరత ఏర్పడింది. ప్రస్తుతం ఒక గ్రామానికి, వారానికి నాలుగుసార్లు ఎరువు మాత్రమే సరఫరా అవుతున్నదని వారు తెలిపారు. ఎరువుల సరఫరా పెంచకపోతే పంటలు దెబ్బతినగలవని వారు తెలిపారు. ఉత్పత్తి రాష్ట్రాలకు విజయవాడ సరఫరా ప్యాకేజీ 1959-60, 1960-61 సంవత్సరాలకు ఇంకా కేటాయించలేదన్నారు.

ఈ విషయాలపై తగు చర్య తీసుకోగలమని మంత్రులు ప్రతినిధివర్గానికి వాగ్దానం చేశారు.

పబ్లిక్ రంగంలో పాఠశాలల భవనాల నిర్మాణానికి, మరమ్మతులు చేయడానికి కాగల ఖర్చులో 50 శాతాన్ని భరించడానికి కేరళ ప్రభుత్వం అంగీకరించినట్లు తిరువేంద్రం వార్త.



ఆగస్టు 19 వ తేదీన అమెరికా ప్రయోగించనున్న "జెమిని-5" రోదసీ నౌక నమూనా

హైదరాబాదు ధరవరలు

హైదరాబాద్, ఆగస్టు 12—

ఉస్మాన్‌గంజ్‌లో నిన్న మధ్యాహ్నం ఒంటి గంటకు ఉన్న ధరవరలు

100 కి॥ గ్రా.		
సన్నబియ్యం కి. 1	77.40	77.40
అత్యుత్కృష్ట (మధ్యరకం)	68.43	68.43
సాంబమ్నూలు (ముతక)	63.23	63.23
కంకిసాంబార్లు	69.25	69.25
(మొదటి రకం)	78.00	81.00
.. (రెండవ రకం)	74.25	76.00
పప్పుదొన్నలు	68.00	69.00
నువ్వులు	60.00	65.00
వేడుకవగగింజలు (పెద్దవి)	163.00	165.00
జీలకర్రలు	90.00	90.00
కొబ్బరికాయలు 1000కి॥	38.00	40.00
పసుపు ..	114.00	119.00
1వ రకం ..	180.00	225.00
2వ రకం ..	150.00	175.00

బులియన్ మార్కెట్

పెండి 1 కి॥ గ్రా	282.00
.. 10 గ్రా॥	2.95

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	200.00
పాతవి	370.00
పాలకొల్లులో కొత్తవి	280.00
పాతవి	345.00
అమలాపురం పాతవి	345.00
.. కొత్తవి	270.00

కడపలో స్టేడియం నిర్మాణానికి 25 వేలు

అఖిలభారత క్రీడామండలిచే మంజూరు

కడప పట్టణంలో స్టేడియం నిర్మించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనను అఖిలభారత క్రీడా మండలి ఆమోదిస్తూ, అందుకు 25 వేల రూపాయలు మంజూరు చేసింది.

ఆ స్టేడియం ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి ఆధ్వర్యాన వుంటుంది.

భారత హాకీజట్టు యూరప్ దేశాల పర్యటనకు ఆర్థిక సహాయం

సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో యూరోపియన్ దేశాలు పర్యటించనున్న భారత హాకీజట్టుకు ఆర్థికసహాయం మంజూరు చేయవలసిందిగా భారత క్రీడామండలి మొన్న సిఫారసు చేసింది.

18 మంది సభ్యులు, ఒక మేనేజర్, శిక్షకుడు వుండగల ఈ జట్టు బెల్జియం, హాలెండ్, ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ, ఇంగ్లాండ్, పోలాండ్, ఇటలీ, అరబ్ రిపబ్లిక్ దేశాలు పర్యటిస్తుంది.

పాటియాలాలోని జాతీయ క్రీడా సంస్థలో హాకీ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసిన పక్షంలో, దానికి కూడా ఆర్థిక సహాయం అవసరమని ఆ మండలి సిఫారసు చేసింది.

అంతర్జాతీయ హాకీపోటీలు

వచ్చే ఫిబ్రవరిలో ఇండియాలో అంతర్జాతీయ హాకీ పోటీలు జరపాలన్న భారత హాకీ అసోసియేషన్ సమర్పించిన ప్రతిపాదనను కూడా క్రీడా మండలి ఆమోదించింది. ఈ పోటీలకు పాకిస్తాన్‌ను ఆహ్వానించవలసిందిగా కూడా క్రీడా మండలి సూచించింది.

ఈ సమావేశానికి కొత్త ప్రెసిడెంట్ జస్టిస్ కరియప్ప అధ్యక్షత వహించారు.

అంతర్జాతీయ మహిళా హాకీ పోటీలకు తిరస్కృతి

వచ్చే ఏడాదిలో ఇండియాలో అంతర్జాతీయ మహిళా హాకీ పోటీలను నిర్వహించాలన్న అఖిల భారత మహిళా హాకీ సంఘం చేసిన సూచనను క్రీడా మండలి త్రోసిపుచ్చింది.

ఈ ప్రతిపాదన తొందరపాటుతో కూడినదని, 1967లో గాని 1968లో గాని అట్టి పోటీలను జరపాలని కొత్తగా ప్రతిపాదించిన పక్షంలో పరిశీలించడానికి ఈ మండలి సుముఖత వెలిబుచ్చింది.

1967లో ఇండియాలో తృతీయ ఆసియన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరపాలన్న ప్రతిపాదనను, నవంబర్ 25వ తేదీనుంచి మనిలాలో జరగనున్న ద్వితీయ ఆసియన్ పోటీలకు భారత బృందాన్ని పంపాలని జాతీయ సైకిలిస్టు సమాఖ్య చేసిన సూచనను క్రీడా మండలి ఆమోదించలేదు.

అంతర్జాతీయ బాడ్మింటన్ సంఘం

ఆమ్‌స్టర్‌డామ్‌లో జరగనున్న అంతర్జాతీయ బాడ్మింటన్ సమాఖ్య మండలి సమావేశానికి భారత బాడ్మింటన్ సంఘం ప్రతినిధి ఒకరు హాజరు కావడానికి క్రీడా మండలి సమ్మతించింది.

జాతీయ క్రీడా సమాఖ్యలు గాని సంఘాలు గాని సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం క్రింద నమోదు కావాలని ఇంతకు ముందు చేసిన సిఫారసును ఈ సమావేశంలో పునరుద్ఘాటించింది.

క్రీడా సమాఖ్యల కార్యవర్గ సభ్యులు భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ మినహా మిగిలిన చోటా ఒకదానికంటె ఎక్కువ సంస్థలతో సంబంధం వుండరాదని క్రీడామండలి పునరుద్ఘాటించింది.

లార్డ్స్ టేబుల్ టెన్నిస్

మూడు పోటీలలో స్కూల్ విద్యార్థి కాశింఅలీ గెలుపు

హైదరాబాద్, ఆగస్టు 12— లార్డ్స్‌లో టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలలో సెయింట్ జార్జి పాఠశాల విద్యార్థి మీర్‌కాశిం అలీ "మూడు బహుమతులు" గెలుచుకొన్నారు.

పురుషుల సింగిల్స్ పోటీలో కాశిం వి.వి. మోహనరావును ఓడించి ప్రథమ దేశీ తండ్రి దూపే ట్రాఫీ గెలుచుకొన్నారు.

పురుషుల డబుల్స్ సైకిల్‌లో పాకిస్తాన్ హాలిడేతో కలసి, మీర్ కాశిం అలీ, మోహనరావు హనుమంతరావులను ఓడించాడు.

మిక్స్‌డ్ డబుల్స్‌లో కాశిం అలీ, యాస్మిన్‌తో కలసి పాకిస్తాన్, తయాబాలను ఓడించి చాంపియన్ షిప్ గెలుచుకొన్నారు.

క్రికెట్ పోటీల నుంచి రిచర్డ్‌సన్ విరమణ

లండన్, ఆగస్టు 12— మొత్తం 84 టెస్టు పోటీలలో పాల్గొన్న బ్రిటిష్ క్రికెట్ ఆటగాడు పీటర్ రిచర్డ్‌సన్ తాను ఈ సీజన్ ఆఖరు క్రికెట్ పోటీల నుంచి విరమిస్తున్నట్లు ప్రకటించాడు.

విద్యుచ్ఛక్తి సిబ్బంది కోర్కెల పరిశీలన

శాసనసభలో పబ్లిక్‌వర్క్సు మంత్రి హామీ

ఆత్యయిక స్థితిలో సమ్మెకు దిగి శత్రువులకు తోడ్పడరాదని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 12—

"విద్యుచ్ఛక్తి శాఖోద్యోగుల కోర్కెలు ఎంత న్యాయసమ్మతమైనవి అయినప్పటికీ అత్యయిక స్థితిలో తమపైగల బాధ్యతను వారు గుర్తించాలి. ఇండియా శత్రువులకు తోడ్పడే విధంగా వారు సమ్మెకు ఉద్యమించరాదు" అని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు, మరికొందరు సభ్యులు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా మంత్రి ఈ ప్రకటన చేశారు.

విద్యావసరమైన వర్షిమలు యథావిధారం కావసాగేటట్లు చూడడం ప్రభుత్వం కర్తవ్యం కాగలదని, ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేసివున్నప్పటికీ వారి న్యాయసమ్మతమైన కోరికల గురించి ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని మంత్రి హామీనిచ్చారు.

1964 నుంచి కడువుభత్యాన్ని హెచ్చిస్తూ ఎప్పుడెప్పుడు ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసిందో తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ ఉద్యోగుల యూనియన్, (గుంటకల్లు), ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్, (రామగుండం), ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వర్కర్స్‌యూనియన్ (హైదరాబాద్)ల కోర్కెలలో నాలుగ్రహణమైనవని, అందులో జీవన్ వేతనంతో కడువుభత్యాన్ని కలిపివేసి విర్యయాన్ని వెనకటి కాలానికి వర్తింపజేయాలనీ ఒకటి. నెలకు అయిదు రూపాయల చొప్పున కడువు భత్యాన్ని హెచ్చించే ఉత్తరువు 1964.9.1 నుంచి కాక 1964.4.1 నుంచి అమలు వరలాలనేది రెండవదని, నెలకు అయిదు రూపాయల చొప్పున కాక అయిదు రూపాయల చొప్పున రెండవసారిగా కడువుభత్యాన్ని హెచ్చించాలనేది మూడవదని, రెండవసారి కడువుభత్యాన్ని హెచ్చిస్తూ జారీ చేసిన ఉత్తరువును మస్టర్ రోల్ సిబ్బందికి కూడా వర్తింపజేయాలనేది నాల్గవదని మంత్రి ప్రకటించారు.

రెండవసారిగా కడువుభత్యాన్ని పెంచుతూ జారీచేసిన ఉత్తరువును నామినల్ మస్టర్ రోల్ సిబ్బందికి కూడా విస్తరింపజేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. కడువుభత్యాన్ని నెలకు అయిదు రూపాయల చొప్పున హెచ్చిస్తూ జారీచేసిన ఉత్తర్వును 1964.9.1 నుంచి కన్సాలిడేటెడ్ జీతాలు పుచ్చుకునే వారికిందకు వచ్చే ఉద్యోగులకు కూడా విస్తరింపజేయడానికి తాము నిర్ణయించామని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

మిగిలిన కోర్కెల విషయంలో తాను చేయగలిగిన దేమీలేదని ప్రభుత్వం అభిప్రాయపడిందని మంత్రి తెలిపారు.

విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు అరవశేటి సాయంకాలం ఉద్యోగుల యూనియన్ల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో కొన్ని నిర్ణయాలను తీసుకొన్నారని, ఉద్యోగుల కోర్కెలలో అధిక భాగాన్ని విద్యుచ్ఛక్తి సంస్థవారు పరిశీలిస్తున్నారని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

తమ కోర్కెలను అమోదించకపోతే ఆగస్టు 10 వ తేదీ తర్వాత ఏ రోజునైనా సమ్మెను ప్రారంభించగలమని తెలియజేస్తూ ఉద్యోగుల యూనియన్లు నోటీసును అందజేశాయని, కార్మికశాఖ ఉత్తరువుల సవరించి రాజీ పద్ధతిలోనూ ప్రారంభమయ్యాయని ప్రభుత్వశాఖల యూనియన్లకు చెందిన ప్రతినిధుల మధ్య ఇంతవరకు రెండు సమావేశాలు జరిగాయని, మరికొన్ని సమావేశాలు కూడా జరగవచ్చునని మంత్రి ప్రకటించారు.

ప్రారంభంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. విశ్వేశ్వరరావు తన తీర్మానంపైమాట్లాడుతూ, కిందటిసారి ఉద్యోగుల సమ్మెనోటీసు యిచ్చినప్పుడు సమ్మెను ఉపసంహరించుకుంటే వారి కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. నరసింహంతో పబ్లిక్ వర్క్సు మంత్రి ముఖ్యమంత్రి కూడా హామీనిచ్చారని, వారి హామీల దృష్ట్యా ఉద్యోగుల సమ్మెను ఉపసంహరించుకున్నారని, ఇదంతా జరిగి దాదాపు ఏడాది అయిందని, కాని ఉద్యోగుల కోర్కెలను అమోదించడంలో ప్రభుత్వం ఇంతవరకు ఎట్టిదర్యను గైకొనలేదని తెలిపారు.

ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవని, ప్రస్తుతం జరుగుతున్న రాజీ సంప్రతింపుల పట్ల ప్రభుత్వ శాఖాధికారులు శ్రద్ధవహిస్తున్నారు చూడడంలేదని శ్రీ విశ్వేశ్వరరావు అన్నారు.

ప్రభుత్వాధికారులు సిద్ధం కావడంతో రాజీ సంప్రతింపులకై ఏర్పాటుచేసిన సమావేశాలను మూడుసార్లు వాయిదా వేయవలసి వచ్చిందని, ఉద్యోగుల ప్రతినిధులు ప్రతిసారి విస్మయానికి లోనవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ఉద్యోగుల కోర్కెలను అమోదించి, సమ్మెను విరమింపజేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

రేడియో

విజయవాడ, ఆగస్టు 12—

బియ్యం ధరలు	
సంబర్లు (కిలిది) 100 కి॥ గ్రా॥	74.03
అత్యుత్కృష్ట	63.00
ధాన్యం ధరలు	
అత్యుత్కృష్ట 75 కి॥ గ్రా॥	29.25
సంబర్లు (కిలిది)	34.50
అపరాలు	
కందులు 100 కి॥ గ్రా॥	80.00
మినుములు	65.50
పెసలు	80.00
శనగలు	90.43
వేరుశనగకాయలు	7.82
వేరుశనగ పప్పు	137.50
వేరుశనగ నూనె	286.50

రూ. 10 లకే రేడియో

బేటరీ సెల్సుతో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీ గల జపాన్ కయారీ. సంగీతం, వార్తలు ఎక్కడైనా వినొచ్చు. ప్రతి కేంద్రము దక్కుగా వినిపించే పూచీ ఇవ్వబడును. మా కొత్త పథకం ప్రకారం రూ. 10. లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజీ రూ. 2-50 అదనం. కోటా లేదు. ఉచితం. వి. పి. పి. కి రాయండి. నమ్మదగిన సొమ్ము వాపసు చేయబడును.

American Trading Agency
Durgiana (N-26) Amritsar.



ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ఏవర్స్ ఎండ్ అండ్ కంపెనీ, పోస్టు బాక్సు 148, హైదరాబాద్-12.





ఇండియాలో —వజీరు సుల్తాన్‌వారిది

ఆగ్నేయాసియాలో పెద్దదైన సిగరెట్ ఫేక్టరీ, ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్, అది వారి స్వంతం. ఇండియాలో, ఆంధ్రప్రదేశ్‌కు రాజధానియైన హైదరాబాదులో వుంది. ప్రపంచములో ప్రసిద్ధిగాంచినది. అతి వేగంగా పనిచేసే ఆటోమేటిక్ యంత్రాలు, నేర్పుగా పనిచేసే ప్రవీణులు, నాణ్యతను పరిశీలించే వైజ్ఞానికులు, యిందరిలో, దీనికంతకీ సిగరెట్ తయారీలో పరిశోధన చేసేవారి అజమాయిషీ. ఇలాంటి ఫేక్టరీలో ప్రఖ్యాతిపొందిన యే సిగరెట్టు తయారగుచున్నది? చార్‌మినార్.

చార్‌మినార్‌లోని అద్వితీయమైన రుచి అమితమైన సువాసన, ఆ సిగరెట్‌ను భారతదేశంలో జనసామాన్యము కలుగజేయుచున్నవి. కాల్చే ప్రతి నాల్గు సిగరెట్లలోను ఒకటి చార్‌మినార్. ప్రతినెలా తొంబైకోట్ల సిగరెట్లు వాడబడుచున్నట్లు లెక్కకు వస్తుంది. ఈ అగత్యతను పూరించుటకు పూహాతీతమైన వేగములో నిర్మాణం సాగవలె-నిముషానికి యిరవై వేలకు మించిన సిగరెట్ల తయారీ! ప్రపంచస్థాయి కందుకొనిన కంపెనీ మాత్రమే ఆ పని చేయగలదు. ఇండియాలో ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్ వారు అంత పనిని ప్రతిదినము చేయుచున్నారు.

అద్వితీయమైనది చార్‌మినార్, ఇండియాలో ఘనత వహించిన సిగరెట్.

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్

భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు

CAS/VS-2 TBI

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada.
Editor: Narla Venkateswara Rao.